PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 27.04.2012, శుక్రవారం
సంపుటి : 31 సంచిక : 47
పేజీలు : 12, వెల : ₹ 4

24గం॥ చిన్నపిల్లల స్పెషలిస్టులచే వైద్యం చేయు ఏకైక చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
రవి చిన్నపిల్లల ఆసుపత్రి
RICH HOSPITALS
పొగతోట, నెల్లూరు, A.P. ఫోన్: 2328562, 2326228 (ఎమర్జెన్సీ)
➢ తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి 'ఆరోగ్యశ్రీ' పథకం క్రింద సూచించబడిన అన్ని రకముల చిన్నపిల్లల వ్యాధులకు పూర్తి ఉచితంగా కార్పొరేట్ వైద్య సౌకర్యం అందించబడుతున్న చిన్నపిల్లల ఆసుపత్రి
పురిటిపిల్లల ఇంటెన్సివ్ కేర్ యూనిట్(NICU)



నెలతక్కువ, బరువు తక్కువతో పుట్టిన బిడ్డలకు అత్యాధునిక వైద్యచికిత్స చేయుటకై అధునాతన విభాగము.
డా॥ టి.రవికుమార్, M.D. (Paed.), D.C.H.
డైరెక్టర్ & చీఫ్ కన్సల్టెంట్, రిచ్ హాస్పిటల్స్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వముచే రిఫరల్ హాస్పిటల్‌గా గుర్తింపు పొందిన వైద్య సంస్థ

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com

## ముగ్గురిలో ముగ్గురు!







ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుండిన ఉప ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పచ్చజెండా ఊపింది. మరో రెండు నెలలు ప్రభుత్వ కార్యక్రమాలన్నీ స్తంభించిపోతాయి. మొన్నటి వరకూ కోవూరు అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం అధికారులు చేసిన కసరత్తులు అంతా ఇంతా కాదు. అప్పుడు ఒకే నియోజక వర్గం, ప్రస్తుతం 7 నియోజకవర్గాల్లో ఎన్నికలు. ఉదయగిరి శాసనసభకు, నెల్లూరు లోక్‌సభకు.

(మిగతా 10వ పేజీలో)

## గురువారం...
## గుడ్‌న్యూస్‌తో గుడ్‌మార్నింగ్



గురువారం గుడ్‌న్యూస్‌తో తెల్లవారింది. భారతీయులందరి మనసులను పులకింపజేసే వార్తను అన్ని టీవీ ఛానెల్స్ మోసు కొచ్చాయి. ఆ వార్తే షార్‌లో ప్రయోగించిన పీఎస్ఎల్‌వి-సి19 సక్సెస్ అయ్యిందనేది. తెల్లవారుజామున 5.47గంటలకు ప్రయోగం జరుగగా 18 నిముషాలకల్లా అది విజయవంతం అని తెలిపోయింది. నిద్దురలేవగానే టీవీఛానెల్స్ పెట్టిన ప్రతిఒక్క భారతీయుడు ఈ విజయవంతమైన ప్రయోగవార్తను విని ఆనంద పరవశులయ్యారు. ప్రతిరోజూ ఇలాగే తెల్లవారితే ఎంత బాగుండో... అని అనుకుని వుంటారు.

(మిగతా 10వ పేజీలో)

## ఘంటసాలకు ఘననీరాజనం...



వివరాలు 12వ పేజీలో...

## ప్రపంచ 'హృదయా'ధినేత
## శ్రీనాథ్‌రెడ్డి



అనంత విశ్వాన్ని అద్దంలో కుదించ లేము. విశ్వమానవుడికి స్థానికత్వం ఆపాదించటం సరికాదు. అమేయమేధావికి పరిధి విధించటం పొరపాటు. అయినా 'మన' అనే భావనతో, స్వస్థలం, కన్నతల్లి, జన్మభూమిలను గుర్తుతెచ్చుకోవటంలో ఓ కమ్మని పులకింత ఉంది.

డాక్టర్ కొల్లి శ్రీనాథ్‌రెడ్డి. మేధావి దంపతులు కె.వి.రఘునాథరెడ్డి, శ్రీమతి డా॥సరోజినిదేవి. నెల్లూరు జిల్లాలో ఇరువూరు, సంగం గ్రామాలలో పుట్టిన వీరిరువురూ జీవితంలో ఒకటైనారు. వారి ముద్దులపట్టి మన శ్రీనాథ్‌రెడ్డి.

(మిగతా 10వ పేజీలో)

## "ఆధ్యాత్మిక" ఆలాపన...



వివరాలు 10వ పేజీలో...

## వైద్యంలో వైవిధ్యం...




వివరాలు 12వ పేజీలో...




PDF Compressor Free Version



# నెల్లూరు కబుర్లు

## దమ్ముంటే దర్యాప్తు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే మద్యం సిండికేట్లపై నిజాయితీగా దర్యాప్తు జరిపించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం నెల్లూరులోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం సిండికేట్‌లపై నిజాయితీగా దర్యాప్తు జరుపుతున్న శ్రీనివాసరెడ్డిని బదిలీ చేయడంతోనే రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో బయటపడిం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే మద్యం సిండికేట్‌ల జాబితా బయటపెట్టాలన్నారు. ప్రజాపథం కార్యక్రమాన్ని పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడిం దన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డా యని, భవిష్యత్ బీజేపీదేనన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీగా తెలుగుదేశం పూర్తిగా విఫలమైందన్నారు.

ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్నాటి ఆంజనేయరెడ్డి, నాయకులు సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, విజయలక్ష్మి, సి.రమణారెడ్డి, రోశయ్య, సుధాకర్, మొగరాల సురేష్, జీవరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

### చిత్రకళను...
## ఛిన్నాభిన్నం చేసిన ఫ్లెక్సీలు

లలితకళల్లో ప్రముఖస్థానం వహించే చిత్రకళపై మక్కువతో కుంచె చేతబట్టి చిత్రకారుడిగా ఎదిగిన బెల్దా రీకులకు గతంలో జీవనోపాధిని కల్పించేవి బ్యానర్లు. కాని కంప్యూటర్ సహాయంతో డిజైన్ చేసి ఫ్లెక్సీలు ప్రింట్ చేయడం ఎప్పుడు మొదలయ్యిందో, గుడ్డపై బ్రష్, పెయింట్ సహా యంతో చిత్రకారుడు రూపొందించే బ్యానర్లు మరుగున పడిపోయాయి. ఆ వృత్తిని నమ్ముకున్న చిత్రకారులు రోడ్డున పడ్డారు. అంతేకాక ఫ్లెక్సీలు తక్కువ ఖర్చుతో, తక్కువ సమ యంలో తయారవుతుండడంతో అందరూ వాటి వైపు మొగ్గు చూపారు. కాని చిత్రకారుడి చేతితో వేసే బొమ్మలు, అక్షరా లలో ఉట్టిపడే జీవం ఫ్లెక్సీలలో కనిపించదు. మన జీవనసరళి కృత్రిమంగా మారినట్లే ఫ్లెక్సీలు కూడా వుంటాయి. యాంత్రిక జీవనంలో యంత్రాలదే పైచేయి. అందుకే ఇప్పుడు ఎక్కడ చిన్న కార్యక్రమం జరిగినా అక్కడ ఫ్లెక్సీలు ప్రత్యక్షమవు తున్నాయి. ఒకప్పుడు ఎన్నికలసమయంలో విరివిగా బ్యానర్లు కనిపించేవి. కాని ఇప్పుడు అలా కాదు పబ్లిసిటీ కోరుకునే అంశానికే కాక, అనవసర విషయాలకు కూడా వీటిని ఉప యోగించడం పరిపాటి అయిపోయింది. ఇక కొత్త సినిమా విడుదలయిందో సినిమా థియేటర్లున్న రహదారుల వెంబడి వందల ఫ్లెక్సీలు సందడి చేస్తాయి. ఇటీవల ఇద్దరు సినీ హీరోల అభిమానుల దురభిమానానికి అవి ధ్వంసమయ్యాయి. నెల్లూరు నర్తకి థియేటర్ వద్ద జరిగిన ఈ సంఘటనతో పోలీసులు కొత్త సినిమా వచ్చిందంటే గందరగోళంగా కట్టి వుండే ఫ్లెక్సీలను, ఇక కట్టకుండా కట్టడి చేశారు. దాంతో అక్కడ రహదారి విశాలంగా ప్రశాంతంగా కనిపిస్తోం దిప్పుడు. ఏమయితేనేం ఒక మంచి పని జరిగిందని పించింది. ఫ్లెక్సీలు చౌకగా తయారవుతుండడంతో పిల్లల పుట్టినరోజు వేడుకలు, సభలు, సమావేశాలలోనేకాక, చిన్న చిన్న కార్యక్రమాల్లో కూడా ఇవి చోటు చేసుకుంటున్నాయి. ప్రతిదాన్లో ప్లస్సూ, మైనస్‌లున్నట్టే ఈ ఫ్లెక్సీల రాకతో కంప్యూటర్ ఆపరేటర్లకు ఉపాధిలభించగా చిత్రకారులు జీవనోపాధి కోల్పోయారు.

ఏంచేద్దాం కాలం వెంబడి పయనిస్తూ కాలానుగుణంగా చిత్రకారులు కూడా తమ ప్రవృత్తి దిశను మార్చుకోక తప్పదు.

## జనరేటర్ల వితరణ

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం జరుగకుండా నెల్లూరీయుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి రెండు జనరేటర్లను దేవాలయ నిర్వాహక కమిటీకి అందజేశారు. కోనలో త్వరలో బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. విద్యుత్‌కోత సమయంలో భగవంతునికి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆయన జనరేటర్లను వితరణ చేయటం జరిగింది.

## అభివృద్ధికి పునాదులు బిల్డర్లు



సభలో ప్రసంగిస్తున్న బొల్లినేని శీనయ్య

అఖిలభారత బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన నెల్లూరుజిల్లా వేజర్లమండలం మాముడూరులోని బొల్లినేని శీనయ్యకు సోమవారం నెల్లూరులో అపూర్వసత్కారం జరిగింది. హోటల్ లియోలో బిల్డర్స్ అసోసియేషన్ తరపున ఈ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శీనయ్య మాట్లాడుతూ దేశాభివృద్ధిలో బిల్డర్‌లు ప్రముఖపాత్ర పోషిస్తున్నారన్నారు. రహదారులు, నీటి ప్రాజెక్ట్‌లు, భవనాలు, పవర్‌ప్రాజెక్ట్‌లు, పరిశ్రమలు... ఇలా ప్రతి నిర్మాణంలోనూ బిల్డర్ల భాగస్వామ్య ముందన్నారు. లక్షలకోట్లు వెచ్చించి బిల్డర్లు పనిచేస్తున్నారని, కాని ప్రభుత్వం మాత్రం వీరికి సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు. బిల్డర్సందరిని ఒకే తాటిపైకి తీసుకొచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

ఈ సమావేశంలో ఆర్.రాధాకృష్ణన్, కిలారి వెంకటస్వామి నాయుడు, సి.కె.నాయుడు, బాబూరావు, ఎం.వి.కృష్ణయ్య, ఎస్.ఎస్.రెడ్డి, సుబ్రహ్మణ్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఎన్నికల కార్యాలయం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ నేతలు

నెల్లూరు పార్లమెంట్, ఉదయగిరి అసెంబ్లీ ఉపఎన్నికలకు సంబంధించి నెల్లూరు దర్గామిట్టలోని సుజాతమ్మకాలనీలో ఏర్పాటు చేసిన వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల కార్యాల యాన్ని సోమవారం మాజీఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కన్వీనర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా యువత కన్వీనర్ పి.అనిల్‌కుమార్, మాజీఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి, దబ్బల రాజారెడ్డి, వేమిరెడ్డి హంసకుమార్‌రెడ్డి, వేమారెడ్డి శ్రీధర్‌రెడ్డి, రూప్ కుమార్, పి.శ్యాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టోన్‌హౌస్‌పేటలో సిమెంట్‌రోడ్డు

నెల్లూరు నగరంలో మొట్టమొదట వేసిన సిమెంట్‌రోడ్డు స్టోన్‌హౌస్‌పేట రోడ్డే! ఏ.సి.సుబ్బారెడ్డి హయాంలో ఈ సిమెంట్‌రోడ్డు వేసారు. అప్పట్లో ఇంత అవినీతి వుండేది కాదు కాబట్టి ఎంతో నాణ్యతగా ఆ రోడ్డు వేసారు. కాబట్టే ఇన్నేళ్ళు ఎంతో గట్టిగా ఆరోడ్డు వుండింది. నాలుగైదేళ్ల క్రితం నగరంలో వేసిన కొన్ని సిమెంట్‌రోడ్లకంటే కూడా కొన్ని దశాబ్దాల క్రితం వేసిన స్టోన్‌హౌస్‌పేట సిమెంట్‌రోడ్డే గట్టిగా వుందనిపించేది. నగరంలో ఎన్నిచోట్ల సిమెంట్‌రోడ్లు వేసినా స్టోన్‌హౌస్‌పేట రోడ్డు ముందు బలాదూరే! ఈ రోడ్డు మీద మళ్లీ తాజాగా సిమెంట్‌రోడ్డు వేస్తున్నారు. కొత్తగా వేస్తున్న రోడ్డు ఎంత కాలముంటుందో చూడాలి.

## దాతలు ఆదుకోవాలి

ముత్తుకూరు మండలం దొరువులపాలెం పంచాయితీ పరిధిలోని రొయ్యలపాలెం హరిజనవాడకు చెందిన పాముల కృష్ణయ్య రెండు కిడ్నీలు చెడిపోయి ప్రాణాపాయస్థితిలోవున్నాడని, దాతలు ముందు కొచ్చి ఆర్థికంగా అతనిని ఆదుకోవాలని ప్రజాసత్తా వ్యవస్థాపక కో-ఆర్డినేటర్ పి.శోభన్‌బాబు ఒక ప్రకటలో తెలియజేసారు.

## భూగోళాన్ని కాపాడుకోవాలి

ప్రపంచ ధరిత్రి దినో త్సవం సందర్భంగా ఈనెల 22న బాలభవన్ ఆధ్వ ర్యంలో నెల్లూరు గాంధీబొమ్మ వద్ద విద్యార్థుల ర్యాలీ జరి గింది. ఈ ర్యాలీని ఉద్దేశించి బాలభవన్ డైరెక్టర్ గోవింద రాజుల సుభద్రాదేవి మాట్లా డుతూ భావితరాల ప్రజలు పర్యావరణ కాలుష్యంతో ఇబ్బందులు పడకుండా భూగోళాన్ని కాపాడుకోవా లన్నారు. అందుకు అందరూ బాధ్యత వహించి చెట్లను పెంచి ధరిత్రి పరిరక్షణకు కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు నరసింహామూర్తి, సురేష్, విద్యార్థిని, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## ఎస్సై సస్పెండ్

కొండాపురం ఎస్ఐగా పనిచేస్తూ ప్రస్తుతం వి.ఆర్‌లో వున్న ఎ.నాగేశ్వరరావును సస్పెండ్ చేస్తూ ఎస్పీ బి.వి. రమణకుమార్ సోమవారం ఉత్తర్వులు జారీచేసారు. కొండాపురంలో పనిచేస్తున్న ప్పుడు తూర్పుఎర్రబల్లికి చెందిన రైతుల నుండి ఆయన డబ్బులు డిమాండ్ చేసారనే ఆరోపణలొచ్చాయి. బాధితుల ఫిర్యాదు మీద ఆయనను వి.ఆర్.కు పిలి చారు. ఈ ఫిర్యాదుపై పూర్తి స్థాయి విచారణానంతరం ఆయనను సస్పెండ్ వేశారు.

## బాడీ బిల్డింగ్ పోటీలు

హనుమజ్జయంతిని పురస్కరించుకుని మే14వ తేదీన నెల్లూరులో సింహపురి బాడీబిల్డింగ్ పోటీలను నిర్వ హిస్తున్నట్లు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డి.వి.పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 50, 55, 60, 65, 70, 75, 80, 85 కిలోల విభాగంలో పోటీలు జరుగుతాయని, పాల్గొనదల చిన బాడీబిల్డర్స్ మే14న బాడీ వెయిట్ వివరాలివ్వా లని ఆయన కోరారు.

## ఎండాకాలం సెలవులోచ్...

జిల్లాలోని అన్ని పాఠ శాలలకు ఈ నెల 24 నుండి వేసవి సెలవులు ప్రకటిం చారు. జూన్ 12వ తేదీన తిరిగి పాఠశాలలు తెరు స్తారు. వేసవి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఇళ్లకు వెళ్లారు. విహార వినోదయాత్రలకు ప్లాన్ చేసు కుంటున్నారు.

## ఇది దారుణం - సీపీఎం మధు



బాధితులనుద్దేశించి ప్రసంగిస్తున్న మధు

నెల్లూరు హరనాథపురంలో ఆక్రమణల తొలగింపు మూలంగా నిరాశ్రయులైన 700కుటుంబాల వారిని సోమ వారం సీపీఎం జాతీయ కమిటీసభ్యుడు పి.మధు పరా మర్శించారు. సంఘటనా స్థలంలో జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆనంవాళ్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందన్నారు. ఆనం వాళ్ల ముందు అధికారులు డూడూబసవన్నలవుతున్నారని ఆగ్రహించారు. ప్రత్యామ్నాయ వసతి చూపకుండా 700పేదకుటుంబాల వారిని రోడ్డు పాల్జే యడం అన్యాయమన్నారు. నగరంలో ఇంత దారుణం జరుగు తుంటే కలెక్టర్ ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో రౌడీయిజం, దొంగతనాలను అరికట్టలేని పోలీసులు పేదల ఇళ్లను కూల్చడంలో మాత్రం ఉత్సాహంగా పనిచేసారన్నారు.

ఈ కార్యక్రమంలో మాదాల వెంకటేశ్వర్లు, చంద్ర రాజ గోపాల్, ఆర్.శ్రీనివాసరావు, సతీష్, అజయ్‌కుమార్, మోహన్ రావు, రమమ్మ, చక్రపాణి, సూర్యనారాయణలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలతో పుస్తకం



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్పీ బి.వి.రమణకుమార్

ట్రాఫిక్ నియమాలతో కూడిన ఆరుపేజీల పుస్తకాన్ని సోమవారం ఎస్పీ బి.వి.రమణకుమార్ ఆవిష్కరించారు. నెల్లూరు పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లోని ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. ఫింగర్‌ప్రింట్స్ కానిస్టేబుల్ ఎం.రవి, అతని మిత్రుడు వి.వివిఎస్.రెడ్డి ఈ పుస్తకాన్ని రూపొందించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు చంద్ర శేఖర్, ఏ.సి.నాగేశ్వరరావు, నగర ఓఎస్‌డి నరసింహకిషోర్, ఫింగర్‌ప్రింట్స్ సి.ఐ శివారెడ్డి, సౌత్‌ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు మాధవరెడ్డి, గౌరవాధ్యక్షులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి జయంత్యోత్సవాలు

నెల్లూరు, స్టోన్‌హౌస్‌పేటలోని శ్రీ కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఈనెల 23వ తేదీ నుండి ఘనంగా జరుగుతున్నాయి.

దేవస్థానకమిటీ ఛైర్మన్ మునగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మంచికంటి శ్రీనివాసులు, కోశాధికారి వాయుగుండ్ల సాయిసువర్ణ, కార్యనిర్వాహకసభ్యులు అమరా మోహనరావు, కాకుమాని రామ్మోహన్‌రావు, కోట మధుసూదనరావు, యేల్చూరి శ్రీనివాసరావు, దుగ్గిసెట్టి రవి, కోట సత్యనారాయణలు ఉత్సవ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తున్నారు.

## దత్తతకు బిడ్డ!

ఐసిడిఎస్ ద్వారా పది నెలల బిడ్డను గూడూరుకు చెందిన వ్యాపారి ఎం.వెంకటేశ్వర్లు-పరమేశ్వరి దంపతులు దత్తత తీసుకున్నారు. సోమవారం జిల్లా జాయింట్‌కలెక్టర్ సౌరభ్ గౌర్, అదనపు జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతంల సమక్షంలో దత్తత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ బి.రామిరెడ్డి, ఐసిడిఎస్ పి.డి విజయలక్ష్మి, శిశుగృహ మేనేజర్ రమాదేవి పాల్గొన్నారు.

PDF Compressor Free Version



# వరుసబెట్టి... వలసపోతున్నారు!



## ● ఆనం శిబిరం నుండి జగన్ పార్టీలోకి పెరుగుతున్న జంపింగ్‌లు





*నగరం లేదా పట్టణం పరిధిలో ఒక నాయకుడు లేదా ఒక వర్గం పట్టు సాధించి వుండడం చాలా అరుదైన విషయం. గ్రామాలలో రాజకీయాలు చేయడం వేరు... నగరాలలో రాజకీయం వేరు! రాజకీయ నాయకులకు గ్రామాల మీద వున్నంత పట్టు నగరాల మీద వుండదు. నగరంలో పరిస్థితి ఎవడికెవడు అన్నట్టుగా వుంటుంది.*

కాని నెల్లూరునగరం మీద మాత్రం ఆనంవర్గంకు ప్రత్యేకమైన పట్టుంది. స్వర్గీయ ఏ.సి.సుబ్బారెడ్డి హయాం నుండి ఆనంకు పర్మినెంట్ ఓటుబ్యాంకు వుంది. ప్రతి ఎన్నికలలోనూ అదే వారికి శ్రీరామరక్షగా నిలుస్తుంది. వాళ్లు ఏ పార్టీలోకి దూకినా, ఏ పార్టీ నుండి పోటీచేసినా ఆ ఓటు బ్యాంకు వారిదే! కాబట్టే ప్రతికూల వాతావరణం నెలకొన్నప్పుడు కూడా ఆనం వివేకానందరెడ్డి మున్సిపల్ ఛైర్మన్‌గా ఒకసారి, ఎమ్మెల్యేగా మూడుసార్లు నెల్లూరులో గెలవగలిగాడు. నెల్లూరు నగర రాజకీయాలలో ఇంతకాలం ఆనం వివేకాదే పైచేయిగా సాగుతూ వచ్చింది. కాని ఆయన ఆధిపత్యానికి వైయస్సార్ కాంగ్రెస్ రూపంలో ముమ్ముందు సవాళ్లు ఎదురుకానున్నాయా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.

జగన్ ప్రభంజనం దెబ్బతో ఆనం శిబిరం నుండి ఒక్కొక్కరుగా నాయకులు జారుకుంటున్నారు. గతంలోనే ఆనంను విభేదించి వైయస్సార్ కాంగ్రెస్‌లోకి చాలామంది నాయకులు వెళ్లారు. ఇటీవలకాలంలో సంక్రాంతి కళ్యాణ్, కర్తం ప్రతాప్‌రెడ్డి, మాథ్యూస్ వంటి అనుచరులు ఆనం శిబిరాన్ని వీడి వైయస్సార్‌కాంగ్రెస్‌లో చేరారు. అయితే వీళ్లు వెళ్లినదానివల్ల ఆనంకు పడే బొక్కేమీ లేదు. వైయస్సార్ కాంగ్రెస్ స్వింగ్‌లో వుంది కాబట్టి వీళ్లంతా ఆ పార్టీలో చేరారు. ఇంకా కొందరు నాయకులు త్వరలో ఆనం శిబిరాన్ని విడవబోతున్నారు. అయితే ఎంతమంది తమ గూటి నుండి పోతున్నా ఆనం వర్గం మాత్రం దానిని సీరియస్‌గా తీసుకోకపోవడం విశేషం. పోయేవారిని పొమ్మంటున్నారు గాని, ఆపే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.

# రంగంలోకి వంటేరు!

## ● ఉంటుందా కోవూరు జోరు...



గుర్రాన్ని తొట్టిదాకా తీసుకెళ్లగలం గాని నీళ్లు తాగించలేం కదా... కాని చంద్రబాబు ఆ పనిలో విజయం సాధించాడు. గుర్రాన్ని తొట్టిదాకా లాక్కుపోవడమే కాక, బలవంతంగా నీళ్లు కూడా తాగించాడు. కాకపోతే ఇక ఎన్నికలరేస్‌లో ఆ గుర్రాన్ని గెలుపు గుర్రంలా మార్చాల్సివుంది.

నాకొద్దు బాబు... వన్నాదిలేయండి అని వంటేరు వేణుగోపాలరెడ్డి నెత్తినోరు బాదుకున్నా చంద్రబాబు పాషాణహృదయం కరగలేదు. నెల్లూరు లోక్‌సభ అభ్యర్థిగా నువ్వు వుండి తీరాల్సిందేనంటూ వంటేరు వేణుగోపాలరెడ్డి మెడకే గంటకట్టాడు. తెలుగుదేశం అభ్యర్థిగా నెల్లూరు పార్లమెంట్‌కు పోటీచేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. మరో రెండేళ్లలో సాధారణ ఎన్నికలున్నాయి. ఇప్పుడు ఖర్చు... మళ్లీ అప్పుడూ ఖర్చు... రెండు దఫాలుగా వాచిపోతుంది. అందుకే ఉపఎన్నికలలో పోటీకి అందరూ అయిష్టత చూపారు. ఈ పరిస్థితుల్లో వంటేరు తప్పితే మరో గత్యంతరం లేకుండాపోయింది. చంద్రబాబు స్వయంగా జోక్యం చేసుకుని ఆయనను పోటీకి ఒప్పించారు. 2009ఎన్నికలలో నెల్లూరు లోక్‌సభ నుండి ఆయన పోటీ చేయడం తెలిసిందే! ఆ ఎన్నికలలో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి అయిన మేకపాటి రాజమోహన్‌రెడ్డి చేతిలో 60వేల ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఈ పరిస్థితుల్లో పోటీకి దిగడం అంటే సాహసించడమే! మొన్న కోవూరు ఉపఎన్నికలలో ఓటమి తప్పదని తెలిసినా సోమిరెడ్డి దిగాడు. గట్టి పోటీ ఇచ్చాడు. పార్టీ నుండి ఆయనకు అన్ని విధాలుగా సహకారం అందింది. ఇదే సహకారం వంటేరుకు అందుతుందో లేదో? చూడాలి!

## రాజ్యసభకు సచిన్ టెండూల్కర్



ప్రపంచ క్రికెట్ దిగ్గజం, భారత్ క్రికెట్ అభిమానులకు ఆరాధ్యదైవం సచిన్ టెండూల్కర్ రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి కోటాలో క్రీడా రంగం నుండి ఆయనను రాజ్యసభకు ఎంపిక చేయడం జరిగింది. ఈమేరకు గురువారం ఉదయం ఆయన ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీని మర్యాదపూర్వకంగా కలవడంతో ఆయనకు రాజ్యసభ ఖరారైందని సమాచారం బయటకు వచ్చింది. తన 16వ యేటనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన సచిన్, భారత్‌కు అందించిన సేవలు ఎనలేనివి. ప్రపంచ క్రికెట్ చరిత్రలోనే ఏ క్రికెటర్ సాధించనటువంటి రికార్డులను, భవిష్యత్‌లో సాధించలేని ఘనచరితను సొంతం చేసుకుని, సర్ బ్రాడ్‌మన్ సరసన నిలిచాడు. ఇటీవలే వంద సెంచరీలు పూర్తి చేసుకుని భవిష్యత్‌లో కూడా ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. సచిన్ రికార్డులను బద్దలుకొట్టాలంటే ఈ ప్రపంచం ఇంకా ఎన్నో ఏళ్లు వేచి చూడాల్సిందే! భారతరత్నకు ఆయన పేరు ప్రతిపాదనలో వుండగా, అంతకుముందే రాజ్యసభ రావడం విశేషం.

## చప్పట్లు - చివాట్లు

# కష్టాన్ని మరపించే విజయం

అన్నదాత ఆరుగాలం శ్రమించాడు. ఆరునెలలపాటూ రెక్కలు ముక్కలు చేసుకున్నాడు. అర్థరాత్రి లేదు... అపరాత్రిలేదు... ఎప్పుడంటే అప్పుడు చేలోకి పరుగులు తీసి పనులు చేసాడు. పైరు చేతికొచ్చింది. మార్కెట్‌లో అమ్మాడు. మంచి లాభాలు వచ్చాయి. ఈ ఆరునెలల పాటు చేసిన కష్టమంతా కూడా ఆ క్షణంలో రైతు మరచిపోతాడు. ఆ ఆనందక్షణాలు అతను పడిన కష్టాన్నంతా మరచిపోయేలా చేస్తాయి.

ఎంతటి కష్టానైనా, ఎంతటి సమస్యనైనా ఒక సక్సెస్ మరచిపోయేలా చేస్తుంది. అలాంటి సక్సెస్‌నే ఇస్రో శాస్త్రవేత్తలు గురువారం చవిచూసారు. ఇస్రో. భారత అంతరిక్ష ప్రయోగాల సంస్థ. దీని ప్రధాన కార్యాలయం వుండేది బెంగుళూరులో అయినా, దీని గుండెకాయ వుండేది నెల్లూరుజిల్లాలోని శ్రీహరికోటలో! నెల్లూరుజిల్లాకు ప్రపంచపటంలోనే గుర్తింపు తెచ్చింది శ్రీహరికోటలోని షార్‌సెంటర్! కాబట్టే ఇక్కడ ఎప్పుడు రాకెట్ ప్రయోగం జరుగుతున్నా ఆరోజు కులమతాల కతీతంగా జిల్లా ప్రజలందరికీ పండుగే! అక్కడనుండి వదిలే రాకెట్‌ను ప్రతి నెల్లూరీయుడు తమ సొంతదిగా భావిస్తుంటాడు. ప్రతి రాకెట్ విజయాన్ని తమ విజయంగా భావిస్తుంటారు. గురువారం ఇలాంటి విజయాన్నే ఇస్రో శాస్త్రవేత్తలు, భారత జాతి అంతా ఎంజాయ్‌చేసింది. పీఎస్ఎల్వీ-సి19ను నింగిలోకి పంపి విజయవంతం చేయడం ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు మరోసారి ప్రపంచానికి తమ సత్తాచాటారు. ఈ విజయంతో ఇన్నాళ్లు ఆ రాకెట్ రూపకల్పనకు పడ్డ కష్టాన్నంతా మరచిపోగలిగారు.

నాలుగు దశాబ్దాల క్రితం ఇస్రో ప్రస్థానం మొదలైంది. ఎన్నో ఆటుపోట్ల మధ్య ఇస్రో ప్రయాణం సాగింది. సైకిల్ మీద ఉపగ్రహాలను తీసుకెళ్లే స్థితిలో తొలి అడుగులు పడ్డాయి. కొత్తబాట కావడంతో కాళ్లకు అక్కడక్కడా అపజయాల రూపంలో ముళ్లు గుచ్చుకున్నాయి. అయితే శాస్త్రవేత్తలు వెనకడుగు వేయలేదు. వెన్నుచూపలేదు. అరకొర వసతులతోనే అహోరాత్రులు శ్రమించారు. పట్టుదలతో పనిచేసారు. షార్ నుండి ప్రయోగించే రాకెట్లకు వేగం నేర్పారు. వాటి లక్ష్యాన్ని నిర్దేశించారు. లక్షణంగా కక్ష్యలోకి పంపడం అలవాటు చేసారు. ఈరోజు షార్ నుండి రాకెట్‌ను ప్రయోగిస్తున్నారంటే... ఇంటినుండి బయల్దేరిన పిల్లాడు బుద్ధిగా స్కూల్‌కు వెళ్లినట్లు, అది కూడా బుద్ధిగా కక్ష్యలోకి చేరుతుంది. ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్లకు అంతగా క్రమశిక్షణ నేర్పారు. పీఎస్ఎల్వీ సీరీస్‌లో ఇంతవరకు 21 ప్రయోగాలు జరిగితే 20 విజయవంతమయ్యాయంటే అది శాస్త్రవేత్తల అంకిత భావానికి నిదర్శనం.

అయితే ఇస్రో జీఎస్ఎల్వీ సీరీస్‌లోనే ఇంకా నైపుణ్యం సాధించాల్సి వుంది. ఈ సీరీస్‌లో ఇప్పటివరకు 7ప్రయోగాలు జరిగితే మూడు విఫలం కావడం కొంత నిరుత్సాహపరచే విషయమే. అయితే వైఫల్యాలు నేర్పిన అనుభవాలనుండే విజయాలను సృష్టించవచ్చునేది 'షార్' చరిత్రను చదివితేనే తెలుస్తుంది. కాబట్టి ఖచ్చితంగా ముమ్ముందు ప్రపంచంలో గర్వించదగ్గ అంతరిక్ష విజయాలన్నీ కూడా మనవే! ఈ ఆత్మవిశ్వాసంతోనే ఇస్రో ముందడుగు వేయాలి. చంద్రయాన్, అంగారక గ్రహాలపై ప్రయోగాలకు పదునుపెడుతున్న ఇస్రో శాస్త్రవేత్తల బృందం భవిష్యత్‌లో మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షిస్తూ 'లాయర్' అభినందనలు తెలుపుతోంది.

# సవాళ్లకు ఎదురు నిలిచాం... అంతరిక్ష ఆటలో గెలిచాం...!




గురువారం శ్రీహరికోటలోని షార్‌సెంటర్ బ్రహ్మప్రకాశ్‌హాల్‌లో పిఎస్ఎల్వి-సి19 ప్రయోగం విజయానంతరం రాకెట్ నమూనాను విజయగర్వంతో ప్రదర్శిస్తున్న ఇస్రో ఛైర్మన్ రాధాకృష్ణన్, సహశాస్త్రవేత్తలు.

## ఆకాశమంత ఆనందం

చరిత్రంతా ఎదురుదెబ్బలు... గుండెలపై గునపంపోట్లు... మారణహోమాలు... రక్తపాతాలు... ఒక సంవత్సరమా? రెండు సంవత్సరాలా? 600ఏళ్లు దురాక్రమణదారుల పాలనలో మగ్గిమసైపోయింది భారతావని. ఇది పుణ్యభూమి... పుణ్యమూర్తులు నడయాడిన ధన్యభూమి కాబట్టే ఇన్ని వందల ఏళ్ల గునపం పోట్లను తట్టుకుని 60 ఏళ్ల స్వతంత్ర పాలనలోనే అప్రతిహతంగా పురోగమించగలిగింది. ఆరు దశాబ్దాల క్రితం ఈ గడ్డపై ఏ అద్భుతం జరిగినా, ఆ అద్భుతానికి కృషి చేసింది భారతీయుడే అయినా ఆ ఘనత మాత్రం పరాయివారి ఖాతాలోకే వెళ్లేది. కాని ఈరోజు మనం సాధిస్తున్న విజయాలు మనకే సొంతం. భారతజాతికే అంకితం!

PDF Compressor Free Version






## అది పోలీసువిధి కాదు

జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్ 'క్యాప్' ప్రాజెక్ట్ మీద అత్యంత శ్రద్ధ చూపిస్తున్నారు. ఆయన చేస్తున్న పనిని ఆక్షేపించాల్సిన పనిలేదు. అయితే జిల్లా పోలీస్ పనితీరును గాడిలో పెట్టి ఆయన ఇలాంటి కార్యక్రమాలు చేపడితే బాగుంటుంది. జిల్లాలో దొంగతనాలు పెరిగాయి. నేరాలు ఎక్కువవుతున్నాయి. ముందు వీటిమీద దృష్టిపెట్టాలి.

జాస్తి రమణరావు,
నెల్లూరు.

## అది ప్రాచీన సంపదే!

'రామసేతు'ను ప్రాచీన కట్టడంగా ప్రకటించడానికి కేంద్ర ప్రభుత్వం వెనకడుగేస్తుంది. కేవలం డీఎంకె పార్టీకి భయపడే యూపిఏ ఈ నిర్వాకానికి పోతుంది. ప్రపంచంలో అన్ని దేశాలు తమ ప్రాచీన సంపదను కాపాడుకుంటుంటే, మన ప్రభుత్వం మాత్రం ఓట్లబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుంది. రామసేతును కూల్చేయాలని ప్రతిపాదనలు వస్తున్నా ఖండించలేని దుస్థితిలో మన కేంద్ర ప్రభుత్వముంది. రామసేతుపై హిందుత్వ ముద్ర చెరిపేసి, ప్రాచీనకట్టడంగా భావించి, దానిని కాపాడుకోవాలి.

సి.రాజీవి, నెల్లూరు.

## కలియుగ అభిమన్యుడు

అలనాడు పద్మవ్యూహాలు వుండేవి. ఇప్పుడు పద్మవ్యూహాలు కాదు, పనికిమాలిన కుత్సిత కుమ్మక్కు వ్యూహాలు వుంటున్నాయి. కాంగ్రెస్, టిడిపి కుమ్మక్కు వ్యూహం నుండి జగన్ సురక్షితంగా వస్తాడు. జగన్‌ను అరెస్ట్ చేస్తే ఉపఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోతారన్న భయంతో జగన్‌ను అరెస్ట్ చేయలేదు. 2014దాకా ఎటూ తేల్చకుండా దర్యాప్తు సంస్థ నత్తనడక నడవాలని సోనియా ఆదేశించింది. చూసిరమ్మంటే కాల్చివచ్చే విధంగా... దర్యాప్తు సంస్థలు నత్తనడకను తలదన్నేలా ఒక అడుగు ముందుకు మూడడుగులు వెనక్కు వేస్తూ. 'జై దర్యాప్తు సంస్థా' అంటే మేడమ్ ఏమి నీ కోరిక? ఈరోజు ఎవరినైనా అరెస్ట్ చెయ్యాలా అంటున్నాయి దర్యాప్తు సంస్థలు!

కుదుగూరు రంగనాథం,
నెల్లూరు.

# 'ప్రభా'తం

మన దేశంలో అవినీతిని నిర్మూలిస్తే దేశ ప్రజలందరికీ ఉచితవైద్యాన్ని, ఉచిత విద్యను అందించవచ్చు. అవినీతిని సమూలంగా తుడిచిపెట్టి, కుంభకోణాలను అరికడితే పేదలరహిత రాజ్యంగా మార్చొచ్చు. అంతెందుకు... ప్రపంచంలోనే అత్యంత శక్తిసామర్థ్యాలున్న దేశంగా తయారు కావచ్చు. మనకూ అన్నివనరులున్నాయి. వాటిని ఉపయోగించుకునే అవకాశం లేదు. ఆ దిశగా ప్రోత్సహించే ప్రభుత్వాలు లేవు. అయినా ప్రభుత్వం నుండి అందుతున్న అరకొర సహకారంతోనే భారత శాస్త్రవేత్తలు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించాక మనం అనూహ్యంగా పుంజుకున్నది శాస్త్ర సాంకేతిక, రక్షణ రంగాలలోనే! అగ్రరాజ్యాలతో పోటీపడుతూ జాతీయాభిమానంగల శాస్త్రవేత్తల కృషితో ఈ రంగాలలో చాలావేగంగా ముందడుగువేస్తున్నాం.

ఈ నెలలోనే భారత్ శాస్త్రవేత్తలు రెండు అపూర్వ విజయాలను సాధించారు. ఈ నెల 26వ తేదీన నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష ప్రయోగకేంద్రం నుండి ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి19 ఘనవిజయం సాధించింది. ఈ ప్రయోగంతో అంతరిక్ష ప్రయోగాలలో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ముందడుగు వేసింది. ఈ విజయం ఇచ్చిన ఉత్సాహంతో ఇస్రో చంద్రయాన్-2, అంగారకగ్రహంపైకి ఉపగ్రహ ప్రయోగం ప్రయత్నాలను వేగవంతం చేసింది.

ఈ నెలలోనే భారత రక్షణశాఖ సాధించిన మరో విజయం 5వేల కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించడం. భారత దేశం పరిస్థితి మందుపాతరల మధ్య కూర్చున్నట్లుగా వుంది. మన చుట్టూ శత్రువులే... చైనాతో ఒకసారి, పాకిస్థాన్‌తో మూడుసార్లు ఇప్పటికే యుద్ధాలు చేసివున్నాం. బంగ్లాదేశ్ నమ్మదగని మిత్రదేశం. శ్రీలంకతోనూ సంబంధాలు అంతంతమాత్రంగా వున్నాయి. ముఖ్యంగా చైనా, పాకిస్థాన్‌ల నుండి మనకు ముప్పు పొంచివుంది. చైనాతో సరిహద్దు వివాదాలున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్ విషయంలో చైనా వివాదాస్పద పోకడలకు పోతుండడం చూస్తూనేవున్నాం. దీనికితోడు పాకిస్థాన్‌తో ఆ దేశానికి స్నేహసంబంధాలు ఎక్కువయ్యాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాలలో కూడా చైనా సైన్యం కదలికలను చూస్తున్నాం. భవిష్యత్‌లో ఈ రెండు దేశాలతో ముప్పు వున్న దృష్ట్యా భారత రక్షణ వ్యవస్థ అత్యాధునిక క్షిపణి రూపకల్పనకు సిద్ధపడింది. ఈ ప్రయత్నంలోనే అగ్ని-5 రూపుదిద్దుకుంది. కయ్యానికి కాలుదువ్వే చైనా, పాకిస్థాన్ వంటి దేశాలకు హెచ్చరికలను జారీచేస్తూ అణ్వాస్త్ర సామర్థ్యమున్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అగ్ని-5ను ఇటీవల ఒడిషాలోని వీలర్ ఐలాండ్ నుండి విజయవంతంగా ప్రయోగించారు. ఈ ప్రయోగంతో భారత్, ఖండాంతర క్షిపణి సామర్థ్యం కలిగిన అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్‌ల సరసన చేరింది. దాదాపు 80శాతం భారత్ సాంకేతిక పరిజ్ఞానంతోనే దీనిని రూపొందించారు. భవిష్యత్‌లో ఇంకా మెరుగైన క్షిపణులను తయారుచేయగల సామర్థ్యం భారత్‌కు వుందనేది దీనిద్వారా తేటతెల్లమవుతుంది. అయితే దీనికి ప్రభుత్వ సహకారం ఎంతైనా అవసరం.

ఇటీవలకాలంలో మన సైనిక వ్యవస్థ పటిష్టత మీద అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మన జలాంతర్గాముల్లో సగం పనికిమాలినవని 'కాగ్' నివేదిక బయటపెట్టింది. మన యుద్ధట్యాంకులకు తగినంత మందుగుండు సామాగ్రి లేదని సైనిక జనరల్ వి.కె.సింగ్ స్వయంగా ప్రధానికే లేఖ వ్రాసారు. ఇక నాసిరకం యుద్ధట్యాంకులు, వాహనాల కొనుగోలు వంటివి సైనిక వ్యవస్థలో ప్రకంపనలు రేపాయి. భారత సైనిక వ్యవస్థ పటుత్వంపై అనుమానాలు రేకెత్తుతున్న తరుణంలో భారత రక్షణరంగ అభివృద్ధి పరిశోధనా సంస్థ అగ్ని-5ను విజయవంతంచేసి ఆ అనుమానాలను కొంతవరకు నివృత్తి చేసింది.

అణ్వాయుధాల వినియోగంలో స్వతంత్రంగా మారిటోరియం విధించుకున్న భారత్ ఖండాంతర క్షిపణిని రూపొందించింది స్వీయ రక్షణకే గాని, ఇతరదేశాల మీద దాడులకు కాదు. అంతర్జాతీయ సమాజానికి ఈ విషయం తెలుసు. కాబట్టే అగ్రరాజ్యాలు సైతం అగ్ని-5 ప్రయోగాన్ని అభినందించాయేగాని అభిశంసించలేదు.

కాని ఒక్క చైనా మాత్రం ఈ ప్రయోగం విజయవంతం కావడంతో కడుపుమంటతో రగిలిపోతుంది. భారత్‌కంటే తాము అన్ని రంగాల్లోనూ ముందుకెళ్లామని, అవసరం లేని సమయంలో అసందర్భ ప్రేలాపన చేస్తుంది. అగ్ని-5 క్షిపణి ప్రయోగాల పట్ల పెడార్థాలు తీస్తుంది.

పాకిస్థాన్‌తోకంటే కూడా చైనాతోనే మనకు ముప్పు ఎక్కువగా వుందని ఎన్డీఏ ప్రభుత్వంలో రక్షణశాఖమంత్రిగా పనిచేసిన జార్జిఫెర్నాండేజ్ ప్రకటించారు. ఐ.కె.గుజ్రాల్, వాజ్‌పేయి వంటి ప్రధానులు సైతం చైనా నుండి ప్రమాదాన్ని పసిగట్టి, ఆ దిశగా సైనిక వ్యవస్థను పటిష్టపరిచే చర్యలు తీసుకున్నారు. వాజ్‌పేయి తన హయాంలో అణుపరీక్షలకు పచ్చజెండా ఊపడానికి కూడా ప్రధానకారణం చైనా, పాకిస్థాన్‌లతో వున్న శత్రుత్వమే. చైనా ఇప్పటికే 10వేల కిలోమీటర్ల పరిధిలో లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను కలిగివుంది. వీటిని పాకిస్థాన్‌కు అందజేస్తుంది. భారత్‌లోని ఏ ప్రాంతమైనా ఆ దేశాల క్షిపణుల పరిధిలోకి వస్తుంది. కాబట్టి అందుకు దీటైన ఆయుధం కలిగి వుండడం ఎంతైనా అవసరం. ఈ దిశగా ఒక ముందడుగు వేసినందుకు భారతావని సంతోషించాల్సిందే!



## మరో ముందడుగు

మన చుట్టుపక్కల గుంటనక్కల్లాంటి శత్రు దేశాలున్నాయి. చైనా, పాకిస్థాన్‌ల నుండి ప్రతి క్షణం ప్రమాదం పొంచివుంది. ఈ రెండు శత్రు దేశాలను సమర్థవంతంగా ఎదుర్కొగల దిశగా భారత్ మరో ముందడుగు వేసింది. అగ్ని-5 క్షిపణి సక్సెస్‌తో శత్రుదేశాలకు దీటైన హెచ్చరికలు జారీచేసింది.

## 'అంతర్'జాతీయం

- శ్రీలంకలోని తమిళులకు అధికారాలు బదలాయించాలని సుష్మాస్వరాజ్ నేతృత్వంలోని పార్లమెంట్ సభ్యుల బృందం శ్రీలంక అధ్యక్షుడు మహీందరాజపక్సేను కోరింది. శ్రీలంకలో పర్యటించిన ఎంపీల బృందం తమిళప్రాంతాలకు అధికారాలను అప్పగించేందుకు 13వ రాజ్యాంగ సవరణను అమలు పరచాలని కోరింది.
- ప్రపంచ హార్ట్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డాక్టర్ కె.శ్రీనాథ్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ పదవికి ఎంపికైన తొలి భారతీయుడు ఈయనే! వివిధ దేశాల నుండి ఇటీవల దుబాయ్‌లో జరిగిన ప్రపంచ కార్డియాలజీ సదస్సుకు 11వేలమంది ప్రతినిధులు హాజరుకాగా వారంతా శ్రీనాథ్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
- అన్నా బృందంలో తొలి బహిష్కరణ వేటు పడింది. ఆదివారం నోయిడాలో అన్నా బృందం సమావేశం జరుగుతుండగా, ఆ సమావేశాన్ని తన సెల్‌ఫోన్‌లో రికార్డింగ్ చేస్తున్న సభ్యుడు ముఫ్తీషామీం కాజ్మీని కమిటీ నుండి బహిష్కరించారు.
- ఉన్నతవిద్య కోసం అమెరికాకు వెళ్లే వైద్య విద్యార్థులు విద్యాభ్యాసానంతరం స్వదేశానికి తిరిగొస్తామంటూ ప్రభుత్వానికి బాండు రాసివ్వాల్సిందేనని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి గులాంనబీ ఆజాద్ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది నుండే ఈ షరతు వర్తిస్తుందని, విదేశాలలో ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుమతించబోమన్నారు.
- సెక్స్‌వేధింపుల వ్యవహారంలో చిక్కుకున్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి అభిషేక్ సింఘ్వీ పార్టీ పదవితో పాటూ ఎంపీ పదవికి చట్టం, న్యాయవ్యవహారాల పార్లమెంటరీ స్థాయిసంఘం ఛైర్మన్ పదవికి రాజీనామా చేసారు. రానున్న పార్లమెంట్ సమావేశాలలో తన వ్యవహారం కాంగ్రెస్‌కు ఇబ్బందిగా మారకూడదనే ఉద్దేశ్యంతోనే ఆయన రాజీనామా చేసారు.
- కాంగ్రెస్, ఎన్సీపీ పార్టీలకు ఓటు వేయొద్దు... ఈ పార్టీలకు రైతులపై శ్రద్ధలేదు అని లేఖ వ్రాసి మహారాష్ట్రలోని విధర్భకు చెందిన గజానన్(45) అనే రైతు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.
- మంగళవారం పార్లమెంట్‌లో 50మంది కొత్త రాజ్యసభసభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. అరుణ్‌జైట్లీ, మాయావతి, విలాస్‌రావ్‌దేశ్‌ముఖ్, చిరంజీవి, జయాబచ్చన్, రేణుకాచౌదరి వంటి వారు ప్రమాణస్వీకారం చేసినవారిలో వున్నారు.
- 2009నుంచి 2012 ఏప్రిల్ 17వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 426 బూటకపు ఎన్‌కౌంటర్లు జరిగినట్లు జాతీయ మానవహక్కుల కమీషన్ కేసులు నమోదు చేసింది. వీటిలో 84కేసులను పరిష్కరించారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- సందేశాత్మక కథ వస్తే మళ్లీ నటిస్తా. - చిరంజీవి.
వ్యాఖ్య :- *మళ్లీ నటించడమేంటి?... రాజకీయాల్లో నటిస్తూనే వున్నాడుగా!*

వార్త :- బాబు మనిషా? పశువా? - బొత్స.
వ్యాఖ్య :- *పశువులకు గడ్డం వుంటుందా?*

వార్త :- ముమ్ముందు మీ ఆశీర్వాదం కావాలి. - కడప ప్రజాపథంలో సీఎం.
వ్యాఖ్య :- *ఇప్పుడైతే అధిష్టానం ఆశీస్సులు చాలంటారు?*

వార్త :- వై.యస్., జగన్ రాష్ట్రాన్ని దోచారు. - మందా కృష్ణ.
వ్యాఖ్య :- *వై.యస్. వున్నప్పుడేమో ఆయనతో దోస్తీ కట్టి, ఇప్పుడు విమర్శలా?*

వార్త :- పతనం దిశగా యూపిఏ. - వెంకయ్యానాయుడు.
వ్యాఖ్య :- *ఆ సంగతి వాళ్లకీ తెలుసు.*

వార్త :- భాజపాలోకి జీవిత, రాజశేఖర్.
వ్యాఖ్య :- *నెక్స్ట్ సీపీఎమ్మా? సీపీఐనా?*

వార్త :- బాబు మాఫియాలకే మహారాజు. - బొత్స.
వ్యాఖ్య :- *మీ అందరికీ నాయకుడన్నమాట!*

వార్త :- కాంగ్రెస్ బ్రతకాలంటే కిరణ్, బొత్సలను తొలగించాలి. - శంకర్‌రావు.
వ్యాఖ్య :- *ఎందర్ని మార్చినా కాంగ్రెస్ క్లైమాక్స్‌కు చేరింది లేండి!*

వార్త :- మద్యం మాఫియా రాజ్యమేలుతోంది. - సీపీఐ నారాయణ.
వ్యాఖ్య :- *లేదు... ఇంతవరకు కాంగ్రెస్‌పార్టీని మాత్రమే ఏలుతుంది.*

వార్త :- ముఖ్యమంత్రి మార్పు ఉండదు. - రేణుకాచౌదరి.
వ్యాఖ్య :- *ముఖ్యమంత్రి పోస్ట్ ఎంత చీపయింది... మీరు కూడా సీఎం మార్పు గురించి మాట్లాడుతున్నారు.*

వార్త :- ఉపఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు. - దత్తాత్రేయ.
వ్యాఖ్య :- *వాళ్లకు తెలిసిన విషయం గురించి మాట్లాడితే ఏం లాభం?*

వార్త :- టి-కాంగ్రెస్ ఎంపీలపై సస్పెన్షన్ వేటు.
వ్యాఖ్య :- *రోజూ సస్పెండ్‌చేసినా బాగుండనుకుంటారు!*

వార్త :- స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం. - మంత్రి జానారెడ్డి.
వ్యాఖ్య :- *తేదీ, నెల, సంవత్సరం మాత్రం కరెక్ట్‌గా చెప్పరు!*

# వెనామి... బాగు... బాగు

## • లాభాల సాగు



ఈ సంవత్సరం అన్నదాతలకు బాగానే వుంది. ఈ ఏడాది ధాన్యం ఉత్పత్తి బాగానే వచ్చింది. దానికి తగ్గట్లే మద్దతు ధరలు వచ్చాయి. రైతులు ఆనందంగానే వున్నారు. జిల్లాలో వరి తర్వాత ఆక్వాసాగు కీలకం. సముద్రతీరంలోని సూళ్లూరుపేట, వాకాడు, కోట, చిల్లకూరు, ముత్తుకూరు, ఇందుకూరుపేట, విడవలూరు, అల్లూరు, కావలి మండలాలలో వేలాది ఎకరాలలో వెనామి సాగు విస్తృతంగా వుంది. గత ఏడాది వెనామి సాగులో ఒడిదుడుకులు ఎదురయ్యాయి. నాణ్యమైన సీడ్ లేకపోవడం, వాతావరణంలో మార్పులు, అంతర్జాతీయ మార్కెట్‌లో వచ్చిన ఒడిదుడుకుల మూలంగా రేట్లు తగ్గడం వంటి వాటితో వెనామీ రైతులు నష్టపోయారు. కాని ఈ సంవత్సరం మాత్రం వెనామీ రైతుల పరిస్థితి బాగానేవుంది. కౌంట్‌ను బట్టి రేట్లున్నాయి. అవి నిలకడగానే వున్నాయి. వెనామీ దిగుబడి కూడా బాగానే వుంది. ఈ సాగు బాగుండడంతో కోట, వాకాడు, చిల్లకూరు మండలాలలో అయితే రొయ్యల గుంటల లీజులు అమాంతం పెరుగుతున్నాయి. కోట, వాకాడు మండలాల్లో ఎకరా గుంట లీజు లక్షరూపాయలదాకా పోయిందంటే ఆశ్చర్యపడాల్సిందే! అయితే మరీ ఓవర్ కాకుండా ఒక క్రమపద్ధతిలో వెనామీ సాగు చేస్తుంటే అది లాభాలనిస్తుంది. లేదంటే సంక్షోభాలు తప్పవు.

# ప్రతి బిడ్డా చదువుకోవాలి

పదవ తరగతి పాసై 18సంవత్సరాల వయస్సుదాటిన విద్యార్థినులకు అంగన్‌వాడీ కేంద్రాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందజేస్తున్నారు. దీనికిగాను అంగన్‌వాడీ వర్కర్లు గ్రామాలలో పర్యటించి విద్యార్థినులను గుర్తించాలని, వారిచేత ధరఖాస్తులు పూరించి ఉదయగిరి కార్యాలయానికి అందజేయాలని అంగన్‌వాడీ సీడీపిఓ వెంకటలక్ష్మి ఆదేశాలు జారీచేశారు. అలాగే జూన్ 5వతేదీ నుండి పాఠశాలలు ప్రారంభం కానున్నాయని, గ్రామాలలో ఐదుసంవత్సరాలు నిండిన పిల్లలందరినీ గుర్తించి పాఠశాలలో చేర్పేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, నిరక్షరాస్యతను రూపుమాపాలని ఆమె అన్నారు.

ఉదయగిరి మండలంలోని వివిధ గ్రామాలలో ఆమె సెక్టార్ సమావేశాలను ఈ నెల 23, 24తేదీలలో నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్లు సమయపాలన పాటించాలని వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు.

# ఇసుకరాదు... పని సాగదు

## • బిల్డర్ల అష్టకష్టాలు



ఇసుక తవ్వకాలపై హైకోర్టు నిషేధం విధించడంతో బిల్డర్లు, సొంతంగా ఇళ్లు, ఇతర నిర్మాణాలు చేపట్టిన వారి అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఇసుక లేకపోవడంతో ఎక్కడి నిర్మాణాలు అక్కడే ఆగిపోయి వున్నాయి. దీని వల్ల భవన నిర్మాణ కార్మికులకు సైతం పనిలేకుండా పోతుంది.

ఎటువంటి నిర్మాణాలకైనా ఇసుక అవసరం. నెల్లూరులో 200కుపైగా అపార్ట్‌మెంట్లు నిర్మాణంలో వున్నాయి. ఇక కమర్షియల్ కాంప్లెక్స్‌లు, వ్యక్తిగత గృహాలు, ఇతరత్రా నిర్మాణాలు పెద్దఎత్తునే కట్టుబడిలో వున్నాయి. ఇసుక రాకపోతుండడంతో వీటి కట్టుబడి నత్తనడకన సాగుతుంది.

అయితే హైకోర్టు నిషేధమున్నా దొంగచాటుగా ఇసుక తవ్వకాలు జరుగుతూనేవున్నాయి. అయితే రేటు మాత్రం ఆకాశాన్నంటుతుంది. ఒక ట్రాక్టర్ ఇసుక గతంలో 1200 రూపాయలుంటే ఇప్పుడు నాలుగు వేల రూపాయలు పలుకుతుంది. టిప్పర్ ఇసుక 10వేల రూపాయలు పలుకుతుంది. విజిలెన్స్, మైనింగ్‌శాఖ వాళ్లు విస్తృతంగానే దాడులు జరుపుతున్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లు, ట్రాక్టర్లను పట్టుకుంటున్నారు. అయినా కూడా రీచ్‌లలో కాకుండా ఇతర ప్రాంతాలలో ఇసుకను తవ్వి కొందరు బ్లాక్‌లో సినిమా టిక్కెట్లు మాదిరిగా అమ్ముకుంటున్నారు.

# ఖాళీ అవుతున్న వెలుగొండలు


## ఒక్క దుంగకు 1700కూలీ

కలువాయి కేంద్రంగా వెలుగొండ అడవుల నుండి ఎర్రచందనం భారీగా తరలిపోతుంది. అధికారులు దాడులు నిర్వహిస్తున్నా, అక్రమ రవాణాదారులు అటవీప్రాంత గ్రామాలకు కొత్త కొత్త మార్గాలలో ఎర్రచందనాన్ని తరలించేస్తున్నారు. మండల పరిధిలోని మాదన్నగారి పల్లి, సీతారాంపల్లి, కుల్లూరుపేట, ఉయ్యాలపల్లి, ఎర్రాయపల్లి, గ్రామాల సమీప అటవీప్రాంతంలో ఎర్రచందనం విస్తారంగా వుంది. నిరుద్యోగులైన యువకులకు సులభ సంపాదన ఎరగా వేసి, ఎర్రచందనం తరలించేందుకు స్మగ్లర్లు వారిని వాడుకుంటున్నారు. ఒక దుంగ ఎర్రచందనాన్ని అడవి నుండి పర్లకొండ గ్రామ సమీపం వద్దకు చేర్చేందుకు 1500 నుండి 1700రూపాయల కూలీ ఇవ్వటంతో యువకులు దొంగ మార్గాలు వెతుక్కుని అటవీశాఖ అధికారుల కళ్లబడకుండా రాత్రులందు సైతం ఎర్రచందనాన్ని తరలిస్తున్నారు.

ఒక్కరోజు ఒకే వ్యక్తి రెండు మూడు దుంగలను కూడా తరలిస్తున్నట్లు సమాచారం. అంటే రోజుకు దాదాపు ఐదువేల రూపాయల కూలీ అన్నమాట. ఈ విషయం కలువాయి మండలంలోని వలువురిని ఆకర్షిస్తుంది. అయినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ వున్నారని విమర్శలున్నాయి. ఎర్రచందనం సంపదకు మూలమైన వెలుగొండ అటవీ ప్రాంతంలో ఇకపై ఎర్రబంగారం మాయమైపోతుందన్నది వాస్తవం.

# అయ్యా కాపాడండి

దుత్తలూరు మండలంలో ప్రజలు జ్వరాలతో అంటకాగుతున్నారు. పిల్లల నుంచి వృద్ధుల వరకూ జ్వరాల బారిన పడుతున్నారు. ప్రైవేటు వైద్యశాలలు జ్వర పీడితులచే క్రిక్కిరిసిపోతున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మండలంలో అత్యవసర చికిత్సాశిబిరాలు ఏర్పాటు చేయాలని బాధితులు మొరపెట్టుకుంటున్నారు.

PDF Compressor Free Version



# మీ తీరు మార్చుకోండి...

**- వైద్య ఆరోగ్యశాఖాధికారి హెచ్చరిక**



మీ తీరు మారకపోతే మీపై శాఖాపరమైన చర్యలు తప్పవు. ఎమర్జెన్సీ మందులు ఎక్కడున్నాయి? ఫార్మాసిస్ట్ కూడా అందుబాటులో లేడా? విధి నిర్వహణ సమయంలో స్టోర్‌రూమ్‌కు తాళాలు ఎందుకు వేసివున్నారు? అంటూ తన ఆకస్మికతనిఖీలో ఉదయగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, ఫార్మాసిస్టు, స్టోర్‌కీపర్, సిబ్బందిపై కన్నెర్ర చేశారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥మాశిలామణి. వైద్యాధికారి డా॥శ్రీనివాసులురెడ్డి పనితీరుపై తనకు అందిన ఆరోపణలు రుజువు పర్చుకొనేందుకు 23వ తేదీ ఆయన ఉదయగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారు. రెండుసంవత్సరాల కాలంలో ఆరోగ్యకేంద్రానికి మంజూరైన 3.5లక్షల రూపాయల నిధులకు సరైన లెక్కలు లేవని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తానని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న ప్రతి అధికారి, విధి నిర్వహణ ప్రాంతంలోనే నివాసం వుండాలని అలా లేనిపక్షంలో అటువంటి వారిని విధుల నుండి తొలగిస్తామని ఆయన అన్నారు.


## గూడూరు మున్సిపాలిటీ
# తొలి మహిళాకమీషనర్ జి.సుశీలమ్మ



కమీషనరుగా బాధ్యతలు స్వీకరిస్తున్న సుశీలమ్మ

గూడూరు పురపాలక సంఘ తొలి మహిళా మున్సిపల్ కమీషనర్‌గా జి.సుశీలమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు నగరపాలక సంస్థలో మేనేజరుగా పనిచేస్తూ పదోన్నతి పై కమీషనరుగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ కమీషనరుగా బాధ్యతలను నిర్వహిస్తున్న డి.ఇ సీతా రామారావు నుండి ఆమె బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గూడూరు పురపాలక సంఘంలో ప్రధానంగా పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందన్న విషయాన్ని తాను గుర్తించానన్నారు. మొదటి ప్రాధాన్యతగా పారిశుధ్యంపై దృష్టిసారించి సిబ్బంది, ప్రజల సహాయ సహకారాలతో క్లీన్ గూడూరుగా చేస్తానన్నారు. తాను తిరుపతిలో 18 ఏళ్లుగా జూనియర్ అసిస్టెంట్‌గా, శ్రీకాళహస్తి, గూడూరు, పాలకొల్లు, ఒంగోలులో పనిచేసానని, ఒంగోలు నగరపాలక సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తూ పదోన్నతి పై గూడూరు పురపాలక సంఘానికి కమీషనరుగా నియమితులైనట్లు ఆమె తెలిపారు.

# నిరుపేదల సేవలో ఫస్ట్ రోటరీక్లబ్



నిరుపేదలకు సేవచేయడంలో ఉన్న ఆనందం సంతోషం ఎందులోనూ ఉండదని చిన్మయా మిషన్ సంస్థ ప్రతినిధి చిద్రూపానంద ఆచార్య తెలిపారు. గూడూరు మండలం పోటుపాళెం సమీపానున్న దివ్య ఫంక్షన్‌హాలులో రోటరీక్లబ్ గోల్డెన్‌జూబ్లీ ఉత్సవాల సందర్భంగా 21వ తేదీ రాత్రి రోటరీక్లబ్ ప్రతినిధులతో అధ్యక్షుడు దయాకరరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు రోటరీక్లబ్ 50సంవత్సరాల కాలంలో చేసిన పనులను క్లిప్పింగ్స్ ద్వారా అందరికీ చూపించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ప్రజలకు ఇతోధికంగా సాయపడితే సమాజాన్ని మార్చిన వారవుతారని చెప్పారు. క్లబ్ ప్రతినిధి బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి ఈ సందర్భంగా వచ్చిన సభ్యులందరకూ చేసిన సేవలను తెలిపారు. అనంతరం రోటరీ ప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో రొటేరియన్స్ డాక్టర్ సి.ఆర్.రెడ్డి, జి.డి.రెడ్డి, తారాచంద్ దుగార్, కె.మునిగిరీష్, దశరథరామిరెడ్డి, డాక్టర్ జనార్ధనరెడ్డి, మయూరి శ్యాం, డి.రవీంద్రనాథ్‌రెడ్డి, డాక్టర్ కె.మెహర్మణి, డాక్టర్ రోహిణి, అల్లూరు ఆదిశేషారెడ్డి, కె.సుందరరామిరెడ్డి, రోటరీక్లబ్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## రోటరీ ఇంటర్నేషనల్ సెక్రటరీగా
# రాఘవేంద్రషెట్టి



రోటరీక్లబ్ నెల్లూరు మాజీ అధ్యక్షులు రాఘవేంద్రషెట్టిని 2012-13రోటరీ ఇంటర్నేషనల్ 3160జిల్లా సెక్రటరీగా నియమించినట్లు రోటరీ గవర్నర్ ఎం.వి.ఎస్.ప్రభు తెలిపారు. 2010-11లో రాఘవేంద్రషెట్టి అధ్యక్షులుగా పనిచేసి విశేష రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, బెస్ట్‌ప్రెసిడెంట్, బెస్ట్‌క్లబ్ వంటి 20అవార్డులను అందుకొన్నారని తెలిపారు. ఆంధ్రా, కర్ణాటకలోని 11జిల్లాలు రోటరీ ఇంటర్నేషనల్ 3160 జిల్లాలోనే వుంటాయన్నారు. రోటరీ మాజీగవర్నర్ దొడ్ల భరత్‌కుమార్ రెడ్డికి, తనకు బాధ్యతలు అప్పగించిన ప్రస్తుత గవర్నర్ ప్రభుకు, రోటరీక్లబ్ నెల్లూరు అధ్యక్షులు పి.శ్రీనివాసులురెడ్డికి ఈ సందర్భంగా రాఘవేంద్రషెట్టి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదే

**జాతీయ లా కమీషన్ ఛైర్మెన్ పి.వెంకటరామిరెడ్డి**



గొలగమూడి ఆశ్రమం పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న జాతీయ లా కమీషన్ ఛైర్మెన్ పి.వెంకటరామిరెడ్డి, జస్టిస్ చంద్రకుమార్, శ్రీమతి నర్మద, ఎస్పీ బి.వి.రమణకుమార్, విద్యార్థిని సంధ్య

విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే వేదికలు పాఠశాలలే అయినా అందుకు పూర్తి బాధ్యత వహించాల్సింది ఉపాధ్యాయులేనన్నారు భారత లా కమీషన్ ఛైర్మెన్, సుప్రీమ్‌కోర్టు మాజీ న్యాయమూర్తి పి.వెంకటరామిరెడ్డి 22వ తేదీ గొలగమూడి వెంకయ్యస్వామి ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. లంచగొండితనం, మద్యపానం వల్ల కలిగే దుష్పలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. సమాజంలోని రుగ్మతలు, వాటివల్ల జరిగే అనర్థాలను బిడ్డలకు చిన్న వయస్సు నుండే అవగాహన కల్గించాలని కూడా ఆయన పేర్కొన్నారు. విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించే దిశగా విద్యాబోధన జరపాలని సూచించారు. నిరుపేద విద్యార్థులకు విద్యాదానం చేసేందుకు కృషిచేస్తున్న గొలగమూడి వెంకయ్యస్వామి ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ అధికారి బాలసుబ్రహ్మణ్యంను అభినందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్ ఆయన సతీమణి నర్మదలు వెంకయ్యస్వామి ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బహుమతుల కోసం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జస్టిస్ చంద్రకుమార్, నర్మదలు అందజేసిన విరాళంతో ఏర్పాటుచేసిన బహుమతులను భారత లా కమీషన్ ఛైర్మెన్ పి.వెంకటరామిరెడ్డి, జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్‌ల చేతులమీదుగా విజేత విద్యార్థులు అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి శ్రీరామమూర్తి ఆశ్రమ ఈఓ బాలసుబ్రహ్మణ్యం, ఆశ్రమ కమిటీ ఛైర్మెన్ రాంబాబు, వైస్‌ఛైర్మెన్ వెంకయ్య, సభ్యులు క్రిష్ణారావు, వెంకట్రావు, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో ని...

**బీజేపీ జాతీయనా...**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలకమైన ...
రంగంను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు భారతీ...
జనతాపార్టీ జాతీయనేత, రాజ్యసభసభ్యుడు ...
వరపు వెంకయ్యనాయుడు. 22వ తేదీ వెంకటా...
స్వర్ణభారత్ ట్రస్ట్‌లో గొంతు, ముక్కు, చెవి వ్యా...
ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించిన ...
తరం మాట్లాడారు. యూరప్ దేశాలలో ప్రభుత్వా...
వైద్యరంగం అభివృద్ధికోసం బడ్జెట్‌లో 16శా...
నిధులు కేటాయిస్తుంటే మన దేశంలో 1.2శా...
నిధిని మాత్రమే కేటాయింపు చేస్తుందన్నారు. ఈమె...
దేశ జనాభాలో సగంమందికి కూడా కనీస వైద్య...
లందించేందుకు బొటాబొటిగా కూడా సరిపో...
నాయుడు పేర్కొన్నారు. దేశంమొత్తంమీద ఆరు...
రెండులక్షల మంది దంతవైద్యులు, మరో లక్ష...
సర్వేలు నిర్ధారించాయని ఆయన వివరించారు...
వైద్యసేవలు అందుకుంటుండగా, మిగిలిన ...
వినియోగించుకుంటున్నారని తెలిపారు. తన ...
ట్రస్ట్‌లో ఈయన్‌టీ వైద్యసేవలందించేందుకు ...
విష్ణుస్వరూప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద...
ఇప్పటి పాలకులు నిర్వీర్యం చేసేశారని విమర్శిం...
కాకుండా సామాజిక బాధ్యతగా ఉచిత వైద్యశిబిర...
కార్యక్రమంలో కేర్ హాస్పిటల్ వైద్యనిపుణులు డా॥...
డైరెక్టర్ పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌక...

ఎంతో పవిత్రంగా దేవాలయాలకు విచ్చేసే...
చేసుకొనే అవకాశం కల్పించాలని అర్చకస్వాము...
యన్.యానాదిశెట్టి. అర్చక ఆగమ పరీక్షల్లో ఉత్తీ...
ఆయన సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భ...
ఆలయాల పరిరక్షక బాధ్యత అర్చకులదేనని అ...

# పద్య కళాపరిషత్ సేవలు చిరస్మరణీయం



సన్మానాలందుకున్న పాతూరు అన్నపూర్ణ, ఆలూరి శిరోమణిశర్మ, మోపూరు వేణుగోపాలయ్యలు

తెలుగు వారికే సొంతమైన పద్యాన్ని వచనకవిత్వమనే దుడ్డు కర్రతో కొట్టమని పురమాయించిన ప్రఖ్యాతకవి పఠాభి నెల్లూరీయులే. కనుమరుగైపోతున్న పద్యకళా ప్రక్రియను పునరుజ్జీవంచేయడానికి పద్యకళాపరిషత్ ద్వారా నిరంతరంగా కృషిచేస్తున్నదీ నెల్లూరీయులే. కొట్టేదివారే, పెట్టేది వారే అన్నట్లు తమాషాగా వుందికదూ. విషయానికొస్తే ఈనెల 17,18,19 తేదీలలో పద్య కళాపరిషత్ నెల్లూరు టౌన్‌హాలులో మూడురోజుల పాటు "ఆంధ్ర మహాభారత ఉపన్యాసకులు" కార్యక్రమం నిర్విఘ్నంగా జరిపింది.

17న రెడ్‌క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ కన్వీనర్ తుంగా శివప్రసాద్ రెడ్డి సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పద్యానికి పట్టాభిషేకం చేసేందుకు పద్యకళాపరిషత్ చేస్తున్న సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉపన్యాసకులు పాతూరి అన్నపూర్ణ "అరణ్యపర్వం-చతుర్థాశ్వాసము"పై ప్రసంగిస్తూ నన్నయ, ఎర్రన్న అరణ్యపర్వాన్ని పూర్తి చేసినప్పటికీ ఎక్కడా ఔన్నత్యం దెబ్బతినలేదని, ధర్మరాజు ధర్మస్వరూపాన్ని అందులో విపులీకరించారని అన్నారు. ముఖ్య అతిథి తుంగా నారాయణరెడ్డి, పద్యకళాపరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్రప్రసాద్, బి.వి.నరసింహం, ఆర్.వి.శేషయ్యనాయుడు తదితరులు పాతూరి అన్నపూర్ణను శాలువా, పూలమాలతో సత్కరించారు.

18న మాదరస్కూల్ అధినేత వాకాటి విజయకుమార్‌రెడ్డి సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అన్నమాచార్య సంకీర్తనలు 32వేలు, పద్యాలలో 12వేలు మాత్రమే లభించాయని, టిటిడి వారు ఇంకా కృషిచేస్తే పద్యాలకు ప్రాణం పోసినట్టవుతుందని పేర్కొన్నారు. ఉపన్యాసకులు శ్రీ తిక్కన మహాకవి లలితకళాపీఠము వ్యవస్థాపక అధ్యక్షులు ఆలూరి శిరోమణిశర్మ "అరణ్యపర్వం-పంచమాశ్వాసము"పై ప్రసంగిస్తూ పంచమాశ్వాసము 438పద్యగద్యమాల సమాహారమని అందులో పాండవుల ధర్మాన్ని సంపూర్ణంగా వివరించారని అన్నారు. ముఖ్యఅతిథిగా అచ్యుత సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలూరి శిరోమణిశర్మను పద్యకళాపరిషత్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించింది.

19న సభకు గాదిరాజు సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించిన సభలో ముఖ్యఅతిథిగా త్వరకవి వెంకట బాలకృష్ణమూర్తి పాల్గొన్నారు. ఉపన్యాసకులు మోపూరు వేణుగోపాలయ్య "అరణ్యపర్వము-షష్ఠాశ్వాసము"పై మాట్లాడుతూ నన్నయ్య ఆఖ్యానశైలిలోనూ, తిక్కన నాటకీయశైలిలోనూ గొప్పవారైతే ఎర్రన్న వర్ణనాత్మకశైలిలో నిష్ణాతుడని పేర్కొన్నారు. ఈ అశ్వాసములో దుర్యోధన ప్రాయోపవేశం ద్వారా అతడి దురభిమానం, సైంధవపరాభవంతో నీచస్థితి ప్రస్ఫుటమవుతాయని తెలిపారు. పద్యకళాపరిషత్ తరపున వేణుగోపాలయ్యను మెట్టు రామచంద్రప్రసాద్, బి.వి.నరసింహం, సుబ్రహ్మణ్యం తదితరులు ఉచితరీతిన సత్కరించారు.

PDF Compressor Free Version



# ...ులల కొరత ఉంది

## ...కుడు యం.వెంకయ్యనాయుడు



స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఇంన్‌టి వైద్యశిబిరంను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న రాజ్యసభసభ్యుడు యం.వెంకయ్యనాయుడు, పక్కన హైద్రాబాద్ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ విష్ణుస్వరూప్‌రెడ్డి

...మంది వైద్యులు, పదిలక్షల మంది నర్సులు, ...ఇతర శాఖల వైద్యనిపుణుల కొరత ఉందని ...త్వ వైద్యశాలల్లో 26శాతం మంది మాత్రమే ...తం జనం ప్రైవేటు రంగ వైద్య సేవలను ...కోదండరామిరెడ్డి స్మృత్యంకంగా స్వర్ణభారత్ ...న హైద్రాబాద్ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ...టు వరంగా వున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందించేందుకే కూడా నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ...శేఖరం, డా॥కృష్ణచైతన్య ట్రస్ట్ సీఈఓ. శరత్‌బాబు,

# ...ం కలిగించొద్దు

...్తులకు అసౌకర్యంలేకుండా భగవంతునికి సేవ ...జ్ఞప్తిచేశారు దేవాదాయశాఖ సహాయ కమీషనరు ...న అభ్యర్థులకు 23వ తేదీ తన కార్యాలయంలో ...జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ

# త్యాగనిరతికి నిదర్శనం "క్యాప్"

## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్



చైల్డ్ అండ్ పోలీస్ ప్రాజెక్ట్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, పక్కన శ్రీమతి నర్మద, ఎస్పీ బి.వి.రమణకుమార్

సమాజంలో ఎదుటివారికి మనం సహాయం చేస్తే, వారు మరొకరికి సహాయం చేస్తారన్నారు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్. 21వ తేదీ నెల్లూరు కొండాయపాళెంగేటు సమీపంలో గల చైల్డ్ అండ్ పోలీసు ప్రాజెక్టును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చిన్నారులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని భావిభారతపౌరులుగా ఎదగాలని ఆయన "క్యాప్" పిల్లలకు హితవు తెలుపుతూ ఆకాంక్షించారు. సమాజానికి దూరంగా బ్రతుకుతున్న మట్టి పిల్లలను గుర్తించి జీవనవిధానాన్ని మార్చి మాణిక్యాలుగా రూపుదిద్దేందుకు కృషిచేస్తున్న జిల్లా పోలీసుయంత్రాంగం పట్టుదల అభినంద నీయమని పేర్కొన్నారు. "క్యాప్" పిల్లలు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించటంతో పాటు కన్నతల్లికి, జన్మభూమికి సేవచేయాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.వి.రమణకుమార్, జిల్లా జడ్జిలు శ్రీరామూర్తి, చక్రధర్, అదనపు జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, అదనపు ఎస్పీ చంద్రశేఖర్, నగర ఓయస్‌డి నరసింహకిషోర్ జిల్లా సమగ్ర బాలల సంరక్షణ అధికారి మధు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జస్టిస్ చంద్రకుమార్ నగరంలోని కె.యస్.వ్యాస్ పోలీసుస్కూల్‌ను సందర్శించి చిన్నారులకు బహుమతులు అందజేశారు. తర్వాత నెల్లూరు బాలాజీనగర్‌లోని విశాలక్షి వృద్ధాశ్రమానికి కూడా ఆయన వెళ్ళారు. అక్కడి వృద్ధులకు పండ్లు పంపిణీచేశారు. వారితో కొంతసేపు గడిపారు.

# ప్రతిభను వెలికితీస్తే మాణిక్యాలే

## - రత్నం విద్యాసంస్థలచైర్మెన్ కె.వి.రత్నం



గ్రామీణ విద్యార్థిని సంధ్యను అభినందిస్తున్న కె.వి.రత్నం

గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న ప్రతిభను వెలికి తీసినట్లయితే వారు మట్టిలో మాణిక్యాలుగా నిలుస్తారన్నారు రత్నం విద్యాసంస్థల చైర్మెన్ కె.వి.రత్నం. గ్రామీణమండలం ధనలక్ష్మీపురం రత్నం పబ్లిక్‌స్కూల్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్రంలో ప్రథమర్యాంక్ సాధించిన విద్యార్థిని నాయుడు సంధ్య అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈనెల 21వ తేదీ జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనలక్ష్మీపురం రత్నం పబ్లిక్‌స్కూల్‌లో చదివిన కుమారి సంధ్య రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చుకోవటం తమ సంస్థకు గర్వకారణమన్నారు. స్కూలు ఉపాధ్యాయులు ఆమెలోని ప్రతిభను వెలికితీసే విషయంలో విశేషంగా కృషిచేశారని ఆయన అభినందించారు. రత్నం విద్యాసంస్థలు గ్రామీణప్రాంత విద్యార్థులకు తగిన తోడ్పాటు అందించేందుకే కృషిచేస్తున్నాయని రత్నం ప్రకటించారు.

జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలు లేని రోజుల్లో అనగా 1960లలోనే కోచింగ్ సెంటర్లు స్థాపించి చాలా కొద్దికాలంలోనే విద్యారంగంలో ప్రజల మన్ననలను పొందామని ఇది మా సంస్థల పురోభివృద్ధికి సోపానమన్నారు. తమను గుర్తించి ఆదరిస్తున్న ప్రజలకు ఎప్పుడూ రుణపడివుంటామని, విద్యాసేవలు మరింత విస్తరించి అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో కుమారి నాయుడుసంధ్య, ప్రిన్సిపాల్ అజిత, ఉపాధ్యాయులు, సంధ్య తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్ని విస్తృత పరుస్తాం

## - అమరా మోహనరావు


నెల్లూరు వాసవీక్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు ఇంకా విస్తృత పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్యవైశ్య బులియన్ అండ్ పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అమరా మోహనరావు. 23వ తేదీ నెల్లూరు అసోసియేషన్ హాల్‌లో వాసవీక్లబ్ నూతన అధ్యక్షుడు కొప్పవరపు నాగేశ్వరరావు సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సన్మాన గ్రహీత, వాసవీక్లబ్ నూతన అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళతానన్నాడు కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దగ్గుమాటి గోపీకృష్ణ, ప్రధాన కార్యదర్శి తులసి సుధాకర్‌రావు, కోశాధికారి కనగళ్ల శోభన్‌బాబు, గౌరవసలహాదారు ఎంపీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసాయి "విజయఢంకా"




జి.ప్రవీణ్‌కుమార్ 982



కె.సాయిలక్ష్మి 982

ప్రారంభించిన మొదటి బ్యాచ్‌లోనే ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో తమ సొసైటీ విద్యార్థినీవిద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిత మార్కులు సాధించారని నెల్లూరు విశ్వసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యాసంస్థ చైర్మెన్ డా॥ఎస్.సత్య నారాయణ తెలిపారు. మంగళవారం తన సంస్థ కార్యాలయంలో ఆయన అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీవిద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బైపీసీ విభాగంలో కె.సాయిలక్ష్మి 982, పి.కమలనయిని 976, ఎ.బాలశ్రీసౌమ్య మరియు యస్వితలక్ష్మిలు 973 మార్కులు సాధించారన్నారు. అలాగే ఎంపీసీ విభాగంలో జి.ప్రవీణ్‌కుమార్ 982, ఎం.వాసునాయుడు మరియు డి.పూర్ణేష్‌లు 981, ఎన్.ఎస్.భానుప్రకాష్ 975, కె.సాయిప్రభాత్ 970 మార్కులు సాధించారని ఆయన వివరించారు. జూనియర్ ఇంటర్‌లో యంపీసీలో 470కిగాను సి.హెచ్. అభినవ్‌కుమార్ 465, ఆర్.ఎస్.నిషాంత్ 460, గౌతమ్‌సాగర్ 459, మార్కులు సాధించారని బైపీసీలో 440 మార్కులకుగాను టి.అమృత 433, ఎ.శ్రీకావ్య 432, కె.కృష్ణప్రసాద్ 431మార్కులు సాధించారని ఆయన అన్నారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మెన్ కృష్ణమోహన్‌రావు, అధ్యాపకులు, విద్యార్థినీవిద్యార్థులు, పాల్గొన్నారు.

# "కళాంజలి" మ్యూజికల్ నైట్



కళాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో 29వ తేదీ సాయంత్రం ప్రఖ్యాత సంగీత దర్శకుడు కీ॥శే॥సాలూరి రాజేశ్వర రావు మ్యూజికల్‌నైట్ మరియు కళాకారుల డైరెక్టరీ విడుదల కార్యక్రమాలు జరుగనున్నాయని సంస్థ వ్యవస్థాపకులు అనంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాలూరి వాసు, జీ-సరిగమప 2010 విజేత నాగప్రియ, ఐడియా సూపర్ సింగర్ 2009 విజేత సుగందిని, నృత్యకళాకారుడు మాస్టర్ ఆదర్శ్‌లకు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని, ఎస్వీ రామారావు వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారని ఆయన వివరించారు.

# "సృజన" కవిసమ్మేళనం

ప్రపంచ పుస్తక పఠనదినోత్సవం సందర్భంగా ఈనెల 23న సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నెల్లూరు టౌనుహాలులో "పుస్తకం-మస్తిష్కం" అంశంపై కవిసమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు కుట్టి విద్యాసంస్థల అధినేత లతీఫ్‌కుట్టి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పాఠకుడ్ని జీవితాంతం వెన్నంటి నడిచేదే పుస్తకమన్నారు. తదుపరి ప్రముఖ కథారచయిత కోలపల్లి ఈశ్వర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిప్పావఝుల సుబ్రహ్మణ్యం, శానంపూడి కృష్ణయ్య, గంధవళ్ళ కోటేశ్వరరావు, బి.వి.నరసింహం, వినుకొండ వెంకటేశ్వర్లు, సర్వేపల్లి రామ్మూర్తి, "సృజన" అధ్యక్షుడు రాధాకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

# గృహిణుల మెడకు గ్యాస్ గుదిబండ



మహిళలకు అశుభవార్త! మీరు గ్యాస్ బుక్‌చేస్తే ప్రస్తుతం 14రోజులకు వస్తుందని చెప్పి 20రోజులు లేదా 21రోజులకు వంటగ్యాస్ సిలిండర్‌ను సరఫరా చేస్తున్నారు. కుటుంబంలో విద్యుత్‌వాతలాగే గృహిణులకు గ్యాస్‌మోత పెట్టేందుకు త్వరలో చకచకాపావులు కదుపుతున్నారు పౌరసరఫరాలశాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధరబాబు. రడీగా ఉండండి. ఆరుమంది వున్న ఇంటికి ఒక గృహోపకార గ్యాస్ సిలిండర్ 35రోజులొస్తుందంట, ఈ విషయం ఆయనకు తెలియదు. ఎల్‌పిజి గ్యాస్ డీలర్ల సంఘం మరియు ఆయన అడుగులకు మడుగులొత్తుతూ, ఇతరత్రా కూడా చేసే పౌరసరఫరాలశాఖ అధికారులు కలిసి ఒక నిర్ణయానికి వచ్చి సంయుక్తంగా నిగ్గుదేల్చిన సత్యం.

ఈ విషయాన్ని హేతుబద్ధంగా దుద్దిళ్లవారు సమీక్షించారు. రాష్ట్రంలో వంటగ్యాస్ సిలిండర్‌లు దుర్వినియోగం అవుతున్నాయని ప్రభుత్వం దృష్టికి ఇప్పుడే వచ్చిందంట. అందుకని ఆరుమంది కుటుంబసభ్యులున్న ఇంటికి ఒక సిలిండర్ 35రోజులు వస్తుంది కాబట్టి. ప్రస్తుతం అధికారికంగా 14రోజులు, అనధికారికంగా 21రోజులకు సిలిండర్ సరఫరా చేస్తున్నందున దాదాపు 14రోజుల గ్యాస్ దుర్వినియోగం చేస్తున్నారు. ఇలా సాంకేతిక మదింపువేసిన తర్వాత సరాసరి గ్యాస్ సరఫరా గడువునే 35రోజులు చేసేస్తే ఇక దుర్వినియోగం ఎలా? అవుతుంది. మిగిలిన గ్యాస్ సిలిండర్‌లను అధికారులు, డీలర్లు, బ్లాక్‌లో అమ్ముకోవచ్చు, అని వారికివారే ప్రశ్న-జవాబు రెండూ చెప్పేసుకున్నారు. అయితే అంతా చట్టబద్ధంగా టోటల్ కంప్యూటరైజేషన్‌గా జరగాలని ఉత్తర్వులు కూడా జారీ అయిపోయాయి. ఇక మహిళల పాట్లు దుద్దిళ్ల కేరుకే. అధికారుల భార్యామణులు మాత్రం క్యారియర్ తొందరగా సర్దమంటే కట్టెత్తుకొని కొట్టేందుకు సిద్ధమౌతున్నారు. ఆరుమంది ఉన్న కుటుంబంలో వారు మాత్రం బ్లాక్‌లో కొనుక్కోనేందుకు ఇప్పటి నుండే మైండ్‌ను సెట్ చేసుకున్నారు. లోపల్లోపల కొందరు, బాహాటంగా మరికొందరు దుద్దిళ్లకు గుగ్గిళ్లెప్పుడు పెట్తారో? అని దుమ్మెత్తి పోస్తున్నారు.

## కాలధర్మం

# ప్రసాద్ మైకు మూగబోయింది

నెల్లూరు నగరానికి చిరపరిచితమైన ఓ గొంతు మూగబోయింది. మిమిక్రీ కళాకారుడు, హాస్యనటుడు మైకు ప్రసాద్(75) ఈనెల 24న గుండెపోటుతో మరణించాడు. నెల్లూరులో మైకు ప్రసాద్ అంటే తెలియని వారుండరంటే అతిశయోక్తికాదు. రిక్షాలు విరివిగా నడిచే రోజుల్లో నుంచి ఆటోలు హవా కొనసాగుతున్న ఇప్పటి దాకా మైకు తగిలించిన రిక్షాలోనో, ఆటోలోనో కూర్చొని రకరకాల వాణిజ్య ప్రకటనలు గుప్పిస్తూ అందర్నీ ఆకర్షించేవారు ప్రసాద్. వివిధ వస్తువుల అమ్మకాన్ని పెంచేందుకు పెద్దపెద్ద దుకాణాలవారు ఇచ్చే ప్రకటనలను ఆకర్షణీయంగా తన గొంతుతో ఏకకాలంలో ఆడ, మగ గొంతులు మేళవింపుగా మిమిక్రీ చేస్తూ అందర్నీ అలరించేవాడు. ఆ ప్రకటనలు హాస్యభరితమైన డైలాగుల రూపేణా వినిపించడం కూడా ఆయన ప్రత్యేకతగా వుండేది. అంతేకాక ఆయన మంచి హాస్యనటుడు కూడా! ఆయన వివిధ నాటకాల్లో రకరకాల పాత్రల ద్వారా నెల్లూ[illegible] హృదయాల్లో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకొని వ[illegible]ను. ఆయన మరణం పట్ల పలువురు కళాకారులు, పురప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం[illegible]

PDF Compressor Free Version



### మేషం
అశ్వని, భరణి, కృత్తిక 1 పాదము

వృత్తి వ్యాపారాలలో ఆదాయం సంతృప్తికరం. వ్యాపారవృద్ధికై ఆలోచనలుంటాయి. బంధువర్గంతో చిన్న కారణాలపై విభేధాలు ఏర్పడగలవు. కుటుంబ అవసరాలకు, గృహోపకరణాలకు క్రొత్త వస్తువులు కొంటారు. పెట్టిన షేర్లు పెట్టుబడులపై లాభాలుంటాయి. ఉద్యోగులు విధి నిర్వహణలో జాగ్రత్తపడాలి. మిమ్మల్ని అనవసర విషయాలలోకి లాగడానికి ఇతరులు ప్రయత్నిస్తారు.

### వృషభం
కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

ఈ వారం ఖర్చులెక్కువగా ఉంటాయి. వృత్తి వ్యాపారాలలో సామాన్య ఆదాయముంటుంది. క్రొత్త పెట్టుబడులు పెద్దమొత్తాలలో పెట్టకండి. అవసరాలకు ఋణాలు చేయవలసి వస్తుంది. యాజమాన్యాలకు వర్కర్లతో సమస్యలురావచ్చును. క్రయవిక్రయాలలో తొందరపాటు నిర్ణయాలు తీసుకొనవద్దు. వ్యాపారాలలో పోటీకి తట్టుకో పడానికి బాగా శ్రమించాలి. దైవకార్యాలలో పాల్గొంటారు.

### మిథునం
మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ఉద్యోగులకు సహచరులతో అధికారులతో సత్సంబంధాలు నెలకొనగలవు. బిడ్డల విద్యావివాహ ప్రయత్నాలకు చెందిన ఖర్చులు అదనంగా ఉంటాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి బాగుండి ఆదాయం పెరుగుతుంది. క్రొత్త వస్తువులు, వాహనాలు, స్థిరాస్తులు సమకూర్చుకొనే ప్రయత్నాలు చేస్తారు. అనుకున్న పనులను సమయానుకూలంగా జరుపుకొంటారు.

### కర్కాటకం
పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష


వృత్తి వ్యాపారాలలో ఆదాయము స్వల్పంగా పెరుగుతుంది. క్రొత్త పథకాలు, ప్రయత్నాలు ఆర్థికపరంగా ముందుకు సాగే ప్రయత్నాలుంటాయి. వ్యాపకాలు తగ్గించుకొని కుటుంబ శుభకార్యాల కొరకు, బిడ్డల ఉద్యోగ ప్రయత్నాలపై దృష్టిపెడతారు. వ్యవహారాలలో అనుకూలత, ఉద్యోగభారంపై అధికారుల సహకారం బాగుంటుంది. నిరుద్యోగులకు అవకాశాలు దొరకగలవు.

### సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

సాహసోపేతమైన ఆర్థిక నిర్ణయాలు చేయకండి. వ్యాపారవర్గాలకు పోటీవల్ల అవకాశాలు చేజారిపో వచ్చును. బంధువర్గంతో సమస్యలురావచ్చును. కోర్టు వ్యవహారాలు, రావలసిన బాకీలు వాయిదాపడగలవు. పెట్టిన పెట్టుబడుల పై లాభాలుంటాయి. త్వరలో పెద్ద ఖర్చులు తగలవచ్చును. శుభకార్యా ప్రయత్నాలలో కొన్ని ఆటంకాలు లభించగలవు.

### కన్య
ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ముఖ్య విషయాలలో గోప్యంగా ఉంచడం మంచిది. వృత్తివ్యాపారాలలో ఆశించిన ఆదాయముండదు. కుటుంబసభ్యులకు అనారోగ్య బాధ ఉండవచ్చును. చేపట్టిన పనులందు శ్రమ, విశ్రాంతిలోపం వంటి ఇబ్బందులు రావచ్చును. ముఖ్య వస్తువులు, పత్రాలు జాగ్రత్త పరచుకొనడం మంచిది. ఉద్యోగులకు, వ్యాపారులకు అధికారుల వల్ల వత్తిడి ఇబ్బందులుండవచ్చును.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది 27.04.2012 నుండి
తేది. 03.05.2012 వరకు.

ఈవారం మీనంలో బుధుడు, మేషంలో రవిగురువులు, వృషభంలో శుక్రకేతువులు, మిథునకర్కాటక సింహా కన్యారాశులలో చంద్రుడు, సింహంలోకుజుడు తులలో శని, వృశ్చికంలో రాహువు సంచరిస్తారు.

### పంచాంగము:

తేది 29 ఆదివారము గురుమౌఢ్యమి ప్రారంభము.

తేది 1 మంగళవారము
"మేడే" ప్రపంచకార్మిక దినోత్సవము.

### ముహూర్తములు :
ముహూర్తములు లేవు.

### వైశాఖమాస శుక్లపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 27 | శుక్ర | షష్టి | రా॥గం.9.40వ॥ |
| తేది. 28 | శని | సప్తమి | రా॥గం.10.02వ॥ |
| తేది. 29 | ఆది | అష్టమి | రా॥గం.9.51వ॥ |
| తేది. 30 | సోమ | నవమి | రా॥గం.9.12వ॥ |
| తేది. 01 | మంగళ | దశమి | రా॥గం.8.04వ॥ |
| తేది. 02 | బుధ | ఏకాదశి | రా॥గం.6.32వ॥ |
| తేది. 03 | గురు | ద్వాదశి | సా॥గం.4.40వ॥ |

### తుల
చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

అనుకున్న పనులు ముందు వెనుకలుగానో, మార్పులతోగాని సాగుతాయి. వ్యాపారవర్గాలకు ఆశించిన అభివృద్ధి ఉండదు. ఆదాయం తగ్గుతుంది. వృత్తిపరంగా వ్యాపకం బాగుండి ఆదాయం పెరుగుతుంది. బంధుమిత్రుల వల్ల క్రొత్త విషయాలు తెలిసి ఆశ్చర్యపడతారు. కుటుంబసభ్యులకు కొద్ది అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగమార్పులు, స్థానమార్పులుండగలవు.

### వృశ్చికం
విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

మాట నిలబెట్టుకొనడానికి, పరువు మర్యాదలకోసం కష్టపడతారు. ఆత్మీయుల సహకారంతో ఒక ముఖ్య పని జరుగుతుంది. ప్రతి చిన్న విషయానికి బాగా టెన్షన్ పడుతుంటారు. ప్రభుత్వ అనుమతులలో ఆలస్యం జరుగుతుంది. స్థిరాస్తుల లావాదేవీలపై ఇతరుల వత్తిడి ఎక్కువగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో క్రొత్త పథకాలు ప్రవేశపెట్టడం, ఆదాయవృద్ధి ఉంటుంది.

### ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

ఆరోగ్యం, ఆహార విషయాలలో జాగ్రత్తపడండి. పెండింగ్‌లోగల ఆర్థిక లావాదేవీలు, ఋణాలు పరిష్కార దిశగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఉండి ఆదాయం పెరుగుతుంది. స్థానమార్పులు, ఉద్యోగ మార్పులుంటాయి. ఉద్యోగులకు అధికారుల సహకారం, ఆదరణ బాగుంటుంది. వస్తు వాహన రిపేర్లుంటాయి. క్రొత్త యంత్రాలు, గృహోపకరణాలు కొంటారు.

### మకరం
ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఇతరుల విమర్శలు లెక్కచేయకుండా ధైర్యంగా తలపెట్టిన పనిని చేసుకొనిపోతారు. వ్యాపార భాగస్వామ్యానికి, పెట్టుబడులకు అవకాశాలు దొరకగలవు. కుటుంబ విషయాలలో కొంత నిర్లిప్తత, బాధ ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో ఒక మోస్తరుగా అభివృద్ధి ఆదాయం పెరుగుదల ఉంటుంది. వాహనాలు నడిపేవారు, యంత్రాల పనులు చేసేవారు జాగ్రత్తగా వుండాలి.

### కుంభం
ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

అవసరమైన సమాచారాలు, ముఖ్యపత్రాలు పొందుతారు. ప్రభుత్వ అనుమతులు, బ్యాంక్ ఋణాలు లభిస్తాయి. వ్యాపారవృద్ధికి పెట్టుబడులకు అవకాశాలు బాగుంటాయి. ధైర్యంగా నిర్ణయాలు తీసుకొనడం, అనుకున్న పనులు పూర్తిచేసుకొనడం జరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. క్రొత్త కాంట్రాక్టులు లీజులు లభించే అవకాశం ఉన్నది.

### మీనం
పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

వృత్తి వ్యాపారాలలో ఆశించిన అభివృద్ధి ఉండదు. ఆదాయం తగ్గుతుంది. అవసరాలకు ఋణాలు చేయడం జరుగుతుంది. కొన్ని విషయాలలో కుటుంబవ్యక్తులతో విభేదాలు రావచ్చును. అనుకున్న పనులు నిదానంగా జరగడం, మీ ప్రవర్తన కారణంగా కొందరితో విభేదాలు రావడం జరుగుతుంది. ఉద్యోగులకు బాధ్యత నిర్వహణలో మంచి గుర్తింపు అధికారుల సహకారం బాగుంటుంది.

## "తిక్కన మహాభారతంలో మక్కువగల పాత్ర"



జ్యోతిప్రకాశనంతో కవిసమ్మేళన పూర్వసభను ప్రారంభిస్తున్న తిక్కన రచయితల సంఘం సభ్యులు

తెలుగుభాషను సంరక్షించాలనే ఉద్దేశ్యంతో మహాభారతంలోని పాత్రలను అంశాలుగా కవి సమ్మేళనం జరవడం ఆశ్చర్యంగా, ఆనందంగా వుందన్నారు తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షులు ఆచార్య ఆదిత్య. ఈనెల 21న నెల్లూరులోని ఆచార్య ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహాకవి తిక్కన రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కవిసమ్మేళన పూర్వసభకు ఆయన అధ్యక్షత వహించారు. రచయితల సంఘం అధ్యక్షులు ఊరిబిండి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, ప్రధానకార్యదర్శి మురళీమోహన్‌రాజుల పర్యవేక్షణలో జరిగిన కవిసమ్మేళనంలో "తిక్కన మహాభారతంలో మక్కువగల పాత్ర" అంశంపై కవులు శానంపూడి కృష్ణయ్య, పంచాగ్నుల విశ్వేశ్వరశర్మ, విజయ్‌కుమార్, వనం సుబ్రహ్మణ్యం, బి.యస్.ఆర్.ఆంజనేయులు, అవనిగడ్డ వెంకటకృష్ణమూర్తి, బ్రహ్మారెడ్డి, కె.అశోక్‌కుమార్, టి.మహబూబ్‌లు కవితలు వినిపించారు.

## ఆర్టీసీవారూ... కనికరించండి!

- ముత్తుకూరుకు సరిగా లేని బస్సు సర్వీసులు
- ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణీకులు

ముత్తుకూరు మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నా తగిన రవాణా సౌకర్యాన్ని కల్పించటంలో ఆర్టీసీ వెనుకంజలో ఉంది. ఆర్టీసీ తగినన్ని బస్సు సర్వీసులను మండల పరిధిలోని గ్రామాలకు ఏర్పాటు చేయకపోవటంతో ప్రయాణీకులు ఆటోలను ఆశ్రయించక తప్పటం లేదు. ఆటోవారు షేర్ పద్ధతిలో ప్రయాణీకులను ఎక్కించుకొని తీసుకెళుతున్నారు. కనీసం 16మంది కంటే తక్కువగా వుంటే తప్ప కదలరు. నెల్లూరు సౌత్‌స్టేషన్ ఉత్తరంవైపు బ్రిడ్జివద్ద ఆటోలస్టాండ్ ఏర్పాటుచేసి వుంది. ఇక్కడనుంచి కృష్ణపట్నం వరకూ వివిధ గ్రామాలకు ఆటోలు వెళతాయి. ఆటో నిండితేనే ప్రయాణం. ఆర్టీసీ బస్ సర్వీసులు కూడా ఇక్కడే ఆగుతాయి. అరాకొరా ఆగినా అవి ఎప్పుడు బయలుదేరుతాయో సరిగా అవగాహన లేకపోవటంతో బస్సుల కోసమే ఎదురు చూసేవారు రోడ్డుమీదే ఉండాలి. ఎండాకాలంలో రోడ్డు ప్రక్కగల అంగళ్ళ వద్ద నిలుచుందామంటే, వారు అడ్డంగా వున్నారంటూ ప్రయాణీకులను ఈసడించుకుంటుంటారు. ఆర్టీసీ సర్వీసులో మెయిన్ రోడ్‌లో నుండి మాదరాజుగూడూరు, నారాయణ హాస్పిటల్ వంటి క్రాస్‌రోడ్లలో గల ప్రాంతాలకు వెళ్ళాలంటే అనుకూలం వుండటంలేదు. అందువల్ల తప్పనిసరిగా ఆటోలను ఆశ్రయించక తప్పటంలేదు. అవసరంగా ఆసుపత్రులకు వెళ్ళాల్సిన వారి ఇబ్బందులు చెప్పతరంకాదు. ఆర్టీసీ ఉన్నతాధికారులు దృష్టిసారించి ముత్తుకూరు మండలం వరకూ దారి పొడుగునా గల గ్రామాలకు బస్ సర్వీసులను ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.



## పెళ్ళి సంబంధాలు

### వధువు కావలెను

1. 1970 అక్టోబరు 13 జననం. ఎత్తు 5'9" చదువు యంటెక్ ఉద్యోగం ప్రాజెక్టు మేనేజర్ టి.సి.యస్, బెంగుళూర్. స్వస్థలం నాయుడుపేట మండలం. జీతం నెలకు 90,000/-. మధ్య తరగతి రెడ్డి వ్యవసాయ కుటుంబం.
2. 1978 మే 1 జననం. ఎత్తు 5'10" చదువు బి.టెక్. వృత్తి వ్యాపారం రియల్ ఎస్టేట్స్ బిల్డర్. స్వస్థలం నెల్లూరు. ఆస్తి విలువ 40 కోట్లు. మంచి ఉన్నతమైన రెడ్డి కుటుంబం.
3. 1980 మే 29 జననం. ఎత్తు 5'8". చదువు బి.యస్.సి, యం.సి.ఎ. ఉద్యోగం టెక్‌మహేంద్ర, పూనా. జీతం నెలకు 70,000/-లు. ఆస్తి విలువ 3కోట్లు. స్వస్థలం ఒంగోలు. మధ్య తరగతి ఉద్యోగ రెడ్డి కుటుంబం.
4. 1981 ఏప్రిల్ 11 జననం. ఎత్తు 5'5". చదువు బి.కాం, సి.ఎ.ఐ.సి.డబ్ల్యు.ఎ. ఉద్యోగం ఎమిరేట్స్ ట్రేడింగ్ కంపెని (అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్). జీతం 60,000/- హైదరాబాద్. ఆస్తి విలువ 7కోట్లు. ప్రస్తుత నివాసం హైదరాబాద్. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం.
5. 1984 ఏప్రిల్ 25 జననం. ఎత్తు 5'10". చదువు బి.ఇ(సి.బి.ఐ.టి). ఉద్యోగం డెల్లాయిల్ హైదరాబాద్. జీతం నెలకు 40,000/-లు. ఆస్తి విలువ 3కోట్లు. ప్రస్తుత నివాసం హైదరాబాద్. కాంట్రాక్టర్ కుటుంబం. స్వస్థలం నెల్లూరు జిల్లా.

### వరుడు కావలెను

1. 1980 అక్టోబరు 2 జననం. ఎత్తు 5'. చదువు బి.ఇ.యం.యస్(అమెరికా). ఉద్యోగం అమెరికా. స్టేటస్ హెచ్‌బన్‌బి. ఆస్తివిలువ భాగం 10కోట్లు. తండ్రి వ్యాపార రెడ్డి కుటుంబం. ప్రస్తుత నివాసం మద్రాసు. స్వస్థలం చిత్తూరుజిల్లా.
2. 1985 మార్చి 12 జననం. ఎత్తు 5'5". చదువు బి.టెక్. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. ఆస్తి వాటా 6కోట్లు. స్వస్థలం కోవూరు మండలం.
3. 1978 ఫిబ్రవరి 25 జననం. ఎత్తు 5'4". చదువు బి.టెక్, యం.యస్, పిహెచ్‌డి. మూడుబంగారు పతకాలు ఇంజనీరింగ్‌లో. తండ్రి ప్రొఫెసర్ ఎక్స్ హెడ్. ఎలక్ట్రానిక్స్. స్వస్థలం తిరుపతి. ప్రస్తుతం అమ్మాయి అమెరికా.
4. 1988 జూన్ 10 జననం ఎత్తు 5.2' చదువు బి.డి.యస్(చెన్నై) స్వస్థలం కావలి తాలుకా తండ్రి ఉన్నతమైన పెద్ద రైతు కుటుంబం ఆస్తి వాటా 2కోట్లు.
5. 1986 జనవరి 31 జననం ఎత్తు 5.5' చదువు యం.బి.బి.యస్ మధ్య తరగతి రెడ్డి రైతు కుటుంబం. నెల్లూరు రూరల్ మండలం ఆస్తివిలువ 15 లక్షలు.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413, పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.

98480 34522
94406 39460.

పోస్ట్‌బాక్స్ నెం.4. C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2, మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



## కదంబం

### మాయ

- సిరికి స్వామినాయుడు
పార్వతీపురం, 94940 10330

యిపుడిక్కడ...
కత్తులకోలాటాలైతే లేవుగానీ
కనిపించని గాయాల సలపరమైతే ఉంది!
వొలికే కుంకుమవాగు రక్తపాతమైతే లేదు గానీ
కళింగాంధ్ర కంటితీరాన కన్నీటి ప్రవాహాలైతే ఉన్నాయి!
శత్రు శిబిరాల జాడలైతే లేవుగానీ
కంపెనీ గుడారాల నీడలైతే ఉన్నాయి!
ఎగిరే యుద్ధకేతనాలైతే లేవు గానీ
బహుళ జెండాల కింద బితుకు బితుకు మనే
బతుకులైతే ఉన్నాయి!
యిక్కడ, మరో కళింగ యుద్ధమైతే లేదుగానీ
యుద్ధానంతర విధ్వంసమైతే ఖచ్చితంగా ఉంది!

యిన్నేళ్ళా..... యుద్ధాలంటే...
భౌతిక దాడులతో, భౌగోళికంగా దేశాల్ని
ఆక్రమించుకోవటమేననుకున్నాను.
కానీ... సరిహద్దులు దాటి
వేయితలల మిన్నాగు నా నట్టింట
మరమేయటమనుకోలేదు.
జలగలా... చుక్కనెత్తురు చిందకుండా
లోన జవజీవాల్ని పీల్చేయటమనుకోలేదు.
బంతిపూల తోటల్లాంటి పల్లెల్నీ,
బువ్వార బోసిన దాగ్రరలాంటి పొలాల్నీ,
పల్లె పచ్చని బతుకుల్నీ,
ఓ యినుపగోళ్ళ నిప్పుకోడి దువ్విపోవటమనుకోలేదు!

యిపుడీ కోస్తా ఆకాశం మీద
యినుపడేగల పహారైతే లేదుగానీ
కనిపించని గెద్దలేవో కంకాళాల్ని
పొడుచుకు తింటుంటాయి!
రెట్టల్లా రాలే పిడుగులైతే లేవుగానీ
పసిడి మైదానాలు మాత్రం బూడిదై పోతున్నాయి!
ఉక్కు తిమింగలాల ఉనికైతే లేదుగానీ
కళింగతీరం మీద కల్లోలమైతే ఉంది!
యుద్ధ విన్యాసాలైతే లేవుగానీ
ఉరితాళ్ల మధ్య బతుకు ఊగిసలాటైతే ఉంది!
ఉత్తరాంధ్రలో యిపుడు ఊళ్లయితే లేవుగానీ
వల్లకాళ్లు మాత్రం బాగానే విస్తరిస్తున్నాయి!

యిన్నేళ్ళా, ప్రళయమంటే...
భూకంపాలో... పోటెత్తిన సునామీలో... అనుకున్నాను
కానీ... పెట్టుబడుల భూకంపానికి
బతుకులు బుగ్గిపాలవటమనుకోలేదు!
అభివృద్ధి పేరుతో అంతకు మించి జరుగుతున్న
విధ్వంసమనుకోలేదు!

యిపుడు నా కళింగాంధ్ర,
పోరుకెరటాల జనవాహిని.

## బయట బ్రతకలేకే...

### భేతాళకథ

### గల్పిక

పట్టువదలని హైటెక్ విక్రమార్కుడు ఎర్లీ మార్నింగ్ ఎయిట్‌థర్టీకల్లా నిద్రలేచాడు. సమ్మర్‌సీజన్ కావడంతో టిఫిన్ బదులు ఒక నిమ్మకాయసోడా తాగి పెద్దాసుపత్రికి చేరుకున్నాడు. ఎండదెబ్బకు వడదెబ్బ తగిలి మృతి చెందిన ఓ అభాగ్యుడి బాడీని భుజాన వేసుకుని రోటరీక్లబ్ శ్మశానవాటిక వైపుకు నడవసాగాడు. అప్పుడే బాడీలోని భేతాళుడు... రాజా... 43 డిగ్రీల ఎండను సైతం లెక్కచేయకుండా, అంత కంటే కూడా ఏ వైపునుండి ఏ ఆటో గుద్దుతుందో తెలియని నెల్లూరు రోడ్లపై నువ్వు పడుతున్న కష్టాన్ని చూస్తుంటే నా కిడ్నీలు కరిగి నీళ్లవుతున్నాయి. నీకు శ్రమ తెలియకుండా వుండేందుకు లేటెస్ట్ రియల్‌స్టోరీ ఒకటి చెబుతాను విను... ఆంధ్రప్రదేశ్‌లో మద్దెలచెరువు సూర్యనారాయణరెడ్డి(సూరి) అని ఓ గ్యాంగ్‌స్టర్ వుండేవాడు. పరిటాల రవీంద్ర అనే ఫ్యాక్షనిస్టు హత్య కేసులో ఈయన ప్రధాన నిందితుడు. వీరిద్దరి మధ్య పాతకక్షలుండేవి. ఆ మొత్తం కథ తెలుసుకోవాలంటే రామ్‌గోపాల్‌వర్మ తీసిన రక్తచరిత్ర 1, 2లను చూడొచ్చు. నేను చెప్పేది రక్తచరిత్ర-3 అన్న మాట. సూరికి భానుప్రకాశ్ అనే ప్రధాన అనుచరుడున్నాడు. సూరి జైలులో వున్నప్పుడు బయట సెటిల్‌మెంట్లన్నీ భానుయే చేస్తుండేవాడు. జైలు నుండి బయటకొచ్చిన సూరికి తన పేరు వాడుకుంటూ భాను వసూలు చేస్తున్న చందాల దందా గురించి తెలిసింది. దీంతో కోపమొచ్చిన సూరి నిన్ను కూడా లేపేస్తానంటూ భానును హెచ్చరించాడు. ఎక్కడ సూరి అన్నంతపని చేస్తాడోనని భానులో ఆందోళన పెరిగింది. ఈ సమాజంలో హత్యకుగురైన వాడికంటే హత్య చేసినవాడికే క్రేజ్ ఎక్కువుంటుంది. అందుకే తనను లేపేస్తా నన్న సూరిని తనే లేపేసాడు. సూరి కారులోనే కూర్చుని సూరినే కాల్చిచంపి పరారయ్యాడు. అప్పటినుండి పోలీసులు గాలిస్తూనే వున్నారు. ఆయన కోసం పోలీసులు ఎన్నో రాష్ట్రాలలో సోదాలు చేసారు. ఎట్టకేలకు మొన్న మెదక్‌జిల్లా జహీరాబాద్‌లోని ఓ దాబా వద్ద పోలీసులు అతనిని పట్టుకున్నారు. అయితే పత్రికలలో, టీవీలలో చూస్తే పోలీసులకు దొరికానన్న ఆందోళన, భయం అతనిలో లేవు. అదీగాక కొత్తవాళ్లెవరన్నా పత్రికల్లో ఫోటోలుచూస్తే అందులో పోలీసులెవరో, నిందితుడైన భాను ఎవరో కనిపెట్టలేని విధంగా వుంది. పోలీసులకు దొరికిపోయాననే ఆందోళన కూడా లేకుండా అతను అంత సంతోషంగా ఎందుకున్నట్లు? ఈ ప్రశ్నకు సమాధానం తెలిసి కూడా చెప్పలేక పోయావో తెల్లకార్డు హోల్డర్‌గా వుండి బినామీ మద్యం లైసెన్స్ పొంది అష్టకష్టాలు పడతావని హెచ్చరించాడు.

అప్పుడు విక్రమార్కుడు... భేతాళ నీకు సమాధానం నా ల్యాప్‌టాప్‌లో చూపిస్తాను అంటూ 'పోలీస్‌వేట - భాను అట' అనే వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసాడు.

*****

సరిగ్గా నాలుగు నెలలక్రితం... అది లక్కీ ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి కార్యాలయం... కిరణ్‌తో పాటు హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంశాఖ కార్యదర్శి పంకజ్ ద్వివేది, డిజిపి దినేష్‌రెడ్డి, సిఐడి ఐజి రమణమూర్తి, ఇతర పోలీసు అధికారులున్నారు. కిరణ్ వుండి... సూరి హత్య జరిగి సంవత్సరమైంది. ఇంతవరకు ఆ హత్యచేసిన భానుప్రకాశ్‌ను పట్టుకోలేకపోయారు. అతనిని పట్టుకోవడానికి ఇంకెంతకాలం పడుతుందని కోపంగా ప్రశ్నించాడు. ఆ మాటకు సబితాఇంద్రారెడ్డి వుండి... దానికి అంత తొందరేం సార్... నిదానంగానే పట్టుకుంటారులే... అయినా ఇప్పుడు అర్జంట్‌గా ఆయన్ను పట్టుకుని ఏం చించాలి. ముంబైదాడుల నిందితుడు కసబ్‌ను పట్టుకుని ఏం చేసాం... జైల్లోపెట్టి మేపుతున్నాం. ఇప్పటికి 30కోట్లు ఖర్చయ్యిందంట... పార్లమెంట్‌పై దాడి నిందితుడు మసూద్‌ను ఇలాగే మేపుతున్నాం... వాళ్లకంటే పోటుగాడా ఈ భాను. ఇలాంటి వాళ్లను జైళ్లలో పెట్టి మేపడానికేనా మనముండేది అని ఎడాపెడా కడిగేసింది. ఆ మాటలకు కిరణ్ నోరెళ్లబెట్టాడు. డిజిపి దినేష్‌రెడ్డి అందుకుని... సార్! ఇప్పటికే సంవత్సరమైంది. ఇంకో మూడునెలలకు మించి అతను బయట బ్రతకలేడు... ఖచ్చితంగా బయటకొచ్చి పట్టుబడాల్సిందే అని ధీమాగా చెప్పాడు. అంత గ్యారంటీగా ఎలా చెప్పగలరు అని కిరణ్ ప్రశ్నించాడు. దానికి సిఐడి ఐజి రమణమూర్తి వుండి... ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ సార్! నెలకు వేలకువేలు జీతాలు తీసుకునే మేమే నెల తిరిగే సరికి అప్పులు చేసి బ్రతకాల్సివస్తుంది. ఎందుకంటే ఏ వస్తువు ధర చూసినా చుక్కల్లో వుంటుంది. లక్ష రూపాయల కట్ట ఉదయాన్నే చీలిస్తే సాయంత్రానికి ఒక్క నోటు కూడా వుండదు. పారిపోయిన భాను వద్ద మహాఅంటే నాలుగైదు లక్షలుంటాయి. అవి ఇప్పటికే అయిపోయి అతను ఏ సాయిబాబా గుడివద్దో నిత్యాన్నదాన కార్యక్రమంలో కూర్చుని కడుపు నింపుకుంటుంటాడు. మనం వివిధ కేసుల్లో జైళ్లలో సర్వసుఖాలు అనుభవిస్తున్న సురేష్‌కల్మాడి, రాజా, గాలి జనార్ధన్‌రెడ్డి వంటి వారి గురించి మీడియాలో ప్రచారం చేస్తాం... దాంతో బయట కంటే జైలులోనే సుఖంగా వుంటుందనుకుని భాను మన దగ్గరకే వచ్చి లొంగిపోవడం ఖాయమని చెప్పాడు. అతను చెప్పిన దానికి అందరూ ఓకే అన్నారు.

*****

సరిగ్గా నాలుగునెలల తర్వాత... చేతిలో వున్న డబ్బులు అయిపోవడంతో భానుకు ఏమీ దిక్కుతోచలేదు. ఇక సుఖంగా బ్రతకాలంటే పోలీసులకు దొరకడమే మార్గమనుకున్నాడు. అప్పటిదాకా మధ్యప్రదేశ్‌లోవున్న అతను రైలెక్కి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో దిగాడు. ఎక్కడన్నా పోలీసులు కనపడితే తనను గుర్తుపట్టి అరెస్ట్ చేస్తారేమోననే ఆశతో వారికి ఎదురుగా వెళ్లాడు. కాని వాళ్లెవరూ అతని గురించి పట్టించుకోలేదు. ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ ముందు అటుఇటు తిరగసాగాడు. అయినా పోలీసులు వాళ్లపని వాళ్లు చూసుకుంటున్నారుగాని భాను గురించి పట్టించుకోలేదు. పోలీసులు ఎంతకీ తనను పట్టించుకోకపోవడంతో ఆకలిగా వుందని జహీరాబాద్ దాబా వద్దకు వెళ్లాడు. జేబులో మిగిలిన వందరూపాయలలో 20రూపాయలు పెట్టి ఒక పరోటా తిన్నాడు. వెంటనే ఒక రూపాయి బిళ్ల కాయిన్‌బాక్స్‌లో వేసి హైద్రాబాద్ పోలీసులకు ఫోన్‌చేసి ఇన్‌ఫార్మర్ మాదిరిగా... సార్, సూరి హంతకుడు భాను ఇక్కడ జహీరాబాద్ దాబా వద్ద టిఫిన్ చేస్తున్నాడు. మీరు వెంటనే వస్తే పట్టుకోవచ్చు అని చెప్పాడు. వెంటనే అవతల పోలీసు... పోవయ్యా... పో... ఆయనేమన్నా దావూద్ ఇబ్రహీమా, బిన్‌లాడెనా... నువ్వు చెప్పగానే పరుగెత్తుకుంటూ వచ్చి పట్టుకోవడానికి... ఇవతల తల పగిలిపోయే కేసులో బిజీగావున్నాం... ఇక్కడ ఎమ్మెల్యే గారి ఆడకుక్కను పక్కనే వున్నవాళ్ల మగకుక్క లేపుకుపోయిందంట... ఆ కేసులో మేం బిజీగా వున్నాం అని ఫోన్ పెట్టేసాడు. భానుకు ఏం పాలుపోలేదు. ఏడుపొచ్చినంత పనైంది. జేబులో వున్న చిల్లర అయిపోతే ఇక ఫుడ్డుకూడా వుండదు. వెంటనే ఇంకో రూపాయి బిళ్ల తీసి... సిఐడి పోలీసులకు ఫోన్ చేసాడు. తను ఫలానా దాబా దగ్గర వున్నానని, వెంటనే వచ్చి అరెస్ట్ చేయాలని కోరాడు. అక్కడ పోలీసులు వుండి... మాకింకేం పనీపాట లేదనుకున్నావా... నువ్వు అడగగానే అరెస్ట్ చేయడానికి... అని పోలీసు సమాధానమిచ్చాడు. అప్పుడు భాను నీరసబోయిన గొంతుతో... సార్ ప్లీజ్... బయట బతకలేకున్నాను... వెంటనే అరెస్ట్‌చేసి పుణ్యం కట్టుకోండి అని ప్రాధేయపడసాగాడు. దాంతో ఆ పోలీసు కరిగిపోయి వెంటనే పోలీసు సిబ్బందితో జహీరాబాద్ వెళ్లి భానును అరెస్ట్‌చేసారు.

ఇక్కడితో సీన్ అయిపోవడంతో విక్రమార్కుడు ల్యాప్‌టాప్ మూసేసి... చూసావుగా భేతాళ... భాను ప్రకాశ్ అంత సంతోషంగా వుండడానికి కారణం పోలీసులు అరెస్ట్ చేయడమే! జైలులో విలాసవంతమైన జీవితం అనుభవించబోతున్నాననే ఆనందంతోనే అతను నవ్వుతున్నాడని చెప్పడంతో... ఆ సమాధానికి సంతృప్తిచెందిన భేతాళుడు బాడీని విక్రమార్కుడి బాడీమీదే వదిలేసి బార్‌లో దూరేసాడు.


## ఆక్రమణల తొలగింపు

గూడూరు రెండోపట్టణ పరిధిలోని కోర్టు ప్రహరీగోడను ఆనుకొని ఏర్పాటు చేసుకొన్న బంకులను ఈనెల 21న గూడూరు మున్సిపల్, రెవెన్యూ, అర్ అండ్ బి అధికారులు, పోలీసులు తొలగించారు. దాదాపు పాతికేళ్లుగా కోర్టు ప్రహరీగోడను ఆనుకొని చిన్నచిన్న బంకులు ఏర్పాటు చేసుకోగా వాటిని తొలగించాలని స్థానిక సీనియర్ సివిల్‌జడ్జి ఆదేశాలు జారీ చేయడంతో పదిరోజుల క్రితం ఆక్రమణల తొలగింపునకు అధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతో బాధితులంతా న్యాయమూర్తిని కలసి తమకు కొంత గడువు ఇచ్చినట్టయితే స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకుంటామని వారు వేడుకోవడంతో న్యాయమూర్తి వారికి వారంరోజుల గడువు మంజూరుచేశారు. ఈలోగా వారు హైకోర్టును ఆశ్రయించినప్పటికీ అనుకూలంగా తీర్పురాలేదు. దీంతో వెంటనే ఆక్రమణలను తొలగించాలని న్యాయమూర్తి ఆదేశాలు ఇవ్వడంతో ఉదయం ఆరు గంటల నుండే ఆక్రమణల తొలగింపునకు అధికారుల చర్యలు చేపట్టారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా రెండో పట్టణ ఎస్సై అంకమరావు పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. పలువురు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోగా, మరికొందరు అడ్డుకోవడంతో అధికారులే ఆక్రమణలను తొలగిస్తున్న తరుణంలో ఓ మహిళపై రేకుపడి గాయాలయ్యాయి. ఉన్నఫళంగా తమను వెళ్లిపొమ్మంటే తమ పరిస్థితేంటని అధికారులను నిలదీయడంతో ఇందులో తమ ప్రమేయం ఏమీలేదని, న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి కమీషనరు సీతారామారావు, తహశీల్దారు వరకుమార్, అర్ అండ్ బి జె.ఇ చంద్రశేఖరరెడ్డి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### గూడూరు డివిజన్ వార్తలు

## రౌడీయిజంపై ఉక్కుపాదం

- ఎస్సై షరీఫ్



గూడూరు పట్టణంలో ఈవ్‌టీజింగ్, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపి కఠినచర్యలు తీసుకుంటానని గూడూరు ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన షేక్ షరీఫ్ అన్నారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సంగం నుండి బదిలీపై ఇక్కడకు ఎస్సైగా వచ్చానని తెలిపారు. నేరాల నియంత్రణపై ప్రత్యేకదృష్టి సారించి, రాత్రివేళల్లో బీట్‌లు పెంచి పట్టణంలో దొంగతనాలను అరికట్టడానికి సిబ్బందితో కలసి తనవంతు కృషి చేస్తానన్నారు. తాను 30ఏళ్ళుగా నెల్లూరు సిసిఎస్‌లో నేరాల నియంత్రణలో పనిచేశానని, ఇప్పటివరకు 180రివార్డులు వచ్చాయన్నారు. అలాగే సేవాపతకం, ఉత్తమ సేవాపతకం, ఉమేష్‌చంద్ర అవార్డు, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా 11సార్లు అవార్డు, ఇండియన్ పోలీస్‌మెడల్ లభించిందని, ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తన దృష్టికి వచ్చిందని దీనికి శాశ్వత పరిష్కారం చేపడతానన్నారు.

PDF Compressor Free Version



# "ఆధ్యాత్మిక" ఆలాపన...

మనిషిలోని గుణగుణాలను చాటేవి మాటలయితే, భావాలను వ్యక్తీకరించేది పాటలు. ప్రపంచంలోని అన్ని రకాల భావాలను పాటలద్వారా వెల్లడించగలుగుతారు. పాటలు పాడే కమ్మని గొంతు కలిగివుండడం దేవుడిచ్చిన వరమైతే, ఆ దేవుడి మీదే పాటలు పాడడం అదృష్టమనుకోవాలి.



తన శిష్యురాళ్లతో శ్రీమతి జె.బాలార్క

శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యులు శ్రీ వేంకటేశ్వరస్వామి మీద కీర్తనలు వ్రాసాడు. అవి ఇప్పటికీ అజరామరంగానే వున్నాయి. దేవుడు తమకు వరంగా ఇచ్చిన స్వరాన్ని ఆ దేవుడి సేవకే అంకితం చేస్తున్న వారిలో నెల్లూరుకు చెందిన సుప్రసిద్ధ శాస్త్రీయసంగీత విద్వాంసురాలు శ్రీమతి జె.బాలార్క ఒకరు. ఆమె పాటల్లో భక్తిభావం ఉట్టిపడడమేకాదు, భక్తులను ఆమె పాట ఇట్టే కట్టిపడేస్తుంది. అలాంటి గాయకురాలు ఇటీవల అందరు దేవతామూర్తులను కీర్తిస్తూ చేసిన గానాలతో 'కస్తూరితిలకం' అనే డి.వి.డి.ని రూపొందించారు. వాగ్గేయకారులు పాడిన పాటలు ఆ డి.వి.డిలో వున్నాయి. ఆ డి.వి.డి.ని ఈనెల 21న నెల్లూరు పురమందిరంలో సంకీర్తనా తపస్వి పారుపల్లి రంగనాథ్ ఆవిష్కరించారు.

డి.వి.డి. ఆవిష్కరణకు ముందు ఆమె శిష్యబృందం ఆలపించిన గీతాలు సభలో హైలైట్‌గా నిలచాయి. సుప్రసిద్ధ గాయకులు "గోవిందనామాలతో" ప్రసిద్ధిగాంచిన ప్రముఖులు పారుపల్లి రంగనాథ్‌ను "బాలార్క" శిష్యులందరితో కలిసి ఆత్మీయంగా సత్కరించారు. ఇదే కార్యక్రమంలో తమ గురువు బాలార్కకు ఆమె శిష్యులంతా భక్తిపూర్వక సన్మానాన్ని నిర్వహించారు.

ఈమె అత్తమామలు జె.వి.నారాయణమూర్తి దంపతులు, భర్త భాస్కర్, సోదరులు ఇతర కుటుంబసభ్యులతో పాటు తుంగా శివప్రసాద్‌రెడ్డి, వాకాటి విజయకుమార్‌రెడ్డి, వీరిశెట్టి హజరత్‌బాబు, బి.వి.నరసింహం, నాగదేవీప్రసాద్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## "వేవ్‌ఒన్ టెక్నాలజీ"తో పిప్పిపన్నుకు సత్వర చికిత్స

వైద్యరంగంలో వస్తున్న ఆధునాతన వసతులను సమకూర్చుకుని రోగిబాధకు వేగవంతంగా స్వాంతన చేకూర్చితే ఎంతో మంచిది. అటువంటి పనిని నెల్లూరులోని హ్యాపీ డెంటల్ హాస్పిటల్ వారు చేస్తున్నారు. పిప్పిపన్నును సమూలంగా తొలగించకుండా చెడిపోయిన భాగాన్ని రూట్‌కెనాల్ చికిత్స ద్వారా బాగుచేయడం మనకు తెలిసిందే. అయితే ఈ చికిత్సలో 4 నుండి 5 రోజుల పాటు ఒక్కొక్కసారికి రెండుగంటలసేపు సూదులతో ఇన్‌ఫెక్షన్ శుభ్రంచేసి క్యాప్ బిగించేవారు. కాని ఆధునాతనంగా వెలుగులోకి వచ్చిన "వేవ్‌వన్ టెక్నాలజీ"తో పంటి వేరు చివరి భాగం వరకు ఇన్‌ఫెక్షన్‌ను తొలగించి స్టెరిలైజ్‌వేసి బాగు చేస్తారు. ఈ చికిత్సంతా 10నుండి 15నిమిషాలలో పూర్తికావడం ఈ ప్రక్రియ ప్రత్యేకత. దీనిని ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగా నెల్లూరులోని డాక్టర్ రామచంద్రారెడ్డి హాస్పిటల్ ఎదురుగావున్న హ్యాపీ డెంటల్ హాస్పిటల్‌లో ఇటీవల ఏర్పాటుచేసినట్లు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరీయులకు ఇది శుభవార్తే.

## ప్రపంచ 'హృదయా'ధినేత

(మొదటిపేజీ తరువాయి)

దుబాయ్‌లో 11వేల మంది ఏకగ్రీవంగా ఆమోదించిన వరల్డ్ హార్ట్ ఫౌండేషన్ ఛైర్మెన్. ఫెడరేషన్ చరిత్రలో ఒక భారతీయుని ఛైర్మెన్‌గా ఆమోదించటం ఇదే ప్రథమం.

"WHF an over arching, global, non-governamental organisation and the world's only body dedicated to the global prevention of heart disease and stroke, with focus on low - and middle income countires."

23, మే 1951 సంవత్సరంలో జన్మించిన ఈయన అ, ఆ..లు దిద్దుకొంది ఆంజనేయ విద్యాలయంలో. నెల్లూరు ట్రంకురోడ్డు సమీపంలోని ద్రోణంరాజువారి వీధిలో అర్ధ శతాబ్దం పూర్వం ఈ విద్యాలయం ఉండేది. గుంటూరులో ప్రాథమిక విద్య. హైద్రాబాద్ సెంట్ పాల్స్ స్కూల్‌లో హైస్కూల్ స్టడీస్. హైదరగూడాలోని న్యూ సైన్స్ కళాశాలలో విద్యానంతరం ఉస్మానియా మెడికల్ కాలేజీలో వైద్యం చదువు. మొదట నుండి ఆయనో పుస్తకాలపురుగు. ఢిల్లీలోని ఆల్‌ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో హృద్రోగ నివారణ వైద్యంతో పాటు మరెన్నో వైద్య డిగ్రీలు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ (WHO) నిపుణులలో ఒకరుగా కొనసాగారు. దేశ ప్రధానిగా ఉండిన కీర్తిశేషులు పి.వి.నరసింహారావు వ్యక్తిగత వైద్యబృందానికి నాయకత్వం వహించారు. ఇప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు కూడా అదేస్థాయిలో సేవలందిస్తున్నారు. పౌరఆరోగ్యం అందించటంలో ఈయన సేవలు మరువలేనివి. సహచరిణి శ్రీమతి డా॥సునంద, ఢిల్లీలో స్వచ్ఛంధ వైద్యసహాయాన్ని కూడా అందిస్తున్నారు. శ్రీనాథ్, సునంద దంపతులకు ఇద్దరు బిడ్డలు ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. ఇప్పటికి 71దేశాలలో పర్యటించి వైద్యరంగ సేవలను అందజేశారు. 2005లో భారతదేశం 'పద్మభూషణ్' అవార్డును అందించింది. ప్రపంచవ్యాప్తంగా లెక్కలేనన్ని అవార్డులు, గుర్తింపులు ఆయన స్వంతం. ఇంతటి మేధావి మన నెల్లూరీయుడైనందుకు జిల్లా గర్విస్తుంది. హృదయ 'స్పందన' తెలిసిన శ్రీనాథ్ గురించి ఏమి వ్రాసినా తక్కువే. కార్డియాలజీలో లెజెండ్. అంతే.

# ముగ్గురిలో ముగ్గురు!

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటు నియోజకవర్గంలో ఉదయగిరి ఆత్మకూరు, కావలి, కోవూరు, నెల్లూరు, నెల్లూరుగ్రామీణం, ప్రకాశంజిల్లా కందుకూరు శాసనసభ నియోజకవర్గాలు కలుస్తాయి.

రసవత్తరమైన పోరుకు నెల్లూరుజిల్లా మరోసారి వేదిక అయ్యింది. 24వ తేదీ నుండి ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చింది. అయితే అంతకు ముందుగా మూడు రోజులక్రితమే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలౌతుందన్న విషయం 'లీక్' అయిపోయింది. ఈ మూడు రోజుల్లో సర్దాల్సిందంతా సర్దేశారు ఉపఎన్నికలవీరులు.

కోడ్‌తో ప్రభుత్వ కార్యక్రమాలన్నీ అధికారికంగా బంద్. కాంగ్రెస్‌కంటే తెలుగుదేశంపార్టీకంటే వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ఉపఎన్నికలు నిర్ణయాత్మకమైనవిగా మారాయి. ప్రాణాలొడ్డి అయినా సరే రాష్ట్రంలో తనను నమ్ముకుని శాసన సభ్యత్వాలకు రాజీనామాలు చేసి మాజీలయిన వారందరినీ గెలుపుబాట పట్టించేందుకు వైయస్సార్సీ నాయకుడు జగన్ ఇక క్షణం కూడా వృధాచేయకుండా పోరాడేందుకు సిద్ధమైనట్లు సంకేతాలు వచ్చేశాయి. రాష్ట్రం మొత్తం విషయం ప్రక్కన పెడితే ఒక్క నెల్లూరు జిల్లాలో మేకపాటి సోదరులిద్దరి గెలుపు ఆయనకు ఒక సవాల్‌గా మారింది. కోవూరు శాసన సభ ఎన్నికలు రాష్ట్రంలో ఎన్నికల స్వరూప స్వభావాలను మార్చేశాయి. పదుల కోట్ల రూపాయల డబ్బు పెన్నానీరులా ప్రవహించింది. ప్రస్తుతం 7 అసెంబ్లీ నియోజకవర్గాలను పార్లమెంటు అభ్యర్థులు కవర్ చేయాల్సి వుంది. కోడ్ నిబంధనలు కూడా కఠినంగానే ఉంటాయి. అందుకు తగ్గట్టు మార్గాలను కూడా వెతుక్కోవాల్సిందే.

ఉపఎన్నికల సమరానికి ఎన్నికల కమీషన్ పచ్చజెండా ఊపకముందే రాష్ట్రంలోని మూడు ప్రధానపార్టీలు ఎన్నికల యుద్ధానికి సన్నద్ధమయ్యాయి. 2014 ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా చెప్పుకోబడే ఈ ఎన్నికలలో నెల్లూరుజిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యత వుంది. ఎన్నికలు జరుగనున్న 18 అసెంబ్లీ నియోజకవర్గాలలో మన జిల్లాకుచెందిన ఉదయగిరి వుండగా, ఎన్నిక జరుగనున్న ఏకైక పార్లమెంట్ స్థానం నెల్లూరుదే! అంటే రాష్ట్ర రాజకీయాలే కాదు, జాతీయ రాజకీయాలు కూడా ఏ రకంగా వుండబోతున్నాయన దానికి నెల్లూరుజిల్లా ఓ ముఖ్యకేంద్రంగా మారబోతుంది.

వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిగా మేకపాటి రాజమోహన్‌రెడ్డిని అనుకున్నదే! రాష్ట్రంలో జగన్ వెంట నడిచిన ఏకైక ఎంపీ ఆయనే! జగన్ కోసం ఎంపీ పదవికే రాజీనామా చేసి ఈరోజు నెల్లూరు లోక్ సభకు ఉపఎన్నికలు రావడానికి కారణమయ్యారు. నాయకత్వపరంగా తీసుకుంటే ఆయన పట్ల ప్రజలలో ఏమంత క్రేజ్ లేదు. ఇంకా కొంత వ్యతిరేకతే వుంది. 2009 ఎన్నికలలో నెల్లూరు ఎంపీగా వైయస్ గాలిలో గెలిచాడు. రెండున్నరేళ్లు ఎంపీగా వున్నప్పటికీ నెల్లూరు ప్రజలకు ఆయన అందుబాటులో వున్నది అంతంత మాత్రమే! ఎవరికైనా పొరపాటున షేక్ హ్యాండిస్తే, వెంటనే కర్చీఫ్‌తో చేయి తుడుచుకుంటాడనేంత గొప్ప పేరుందాయనకు. డబ్బుంది... టైం కలిసొస్తుంది కాబట్టి రాజకీయాలలో ముందుకు సాగుతున్నాడు. ఇప్పుడు జగన్ రూపంలో ఆయనకు టైం కలిసొచ్చింది. రేపు ఎన్నికలలో జగన్ పట్ల ప్రజల్లోవున్న ఆదరణే ఆయనకు శ్రీరామ రక్ష... లేకపోయివుంటే ఖచ్చితంగా....?

ఎన్నో లెక్కలు, ఎంతగానో బ్రతిమలాడడం వంటివి పూర్తయిన తర్వాత వంటేరు వేణుగోపాలరెడ్డికి తెలుగుదేశం అభ్యర్థిత్వం ఖరారయ్యింది. వంటేరు మీద ప్రజలలో వ్యక్తిగత వ్యతిరేకత లేదు. 2009ఎన్నికలలో నెల్లూరు లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయాడు కాబట్టి ఆ సింపతి కొంత వుంటుంది. తెలుగుదేశంపార్టీ ఓటు బ్యాంకు వుంది. అయితే ఆయనను గెలిపించే స్థాయిలో చంద్రబాబు నాయకత్వం లేదు. మరి ఏదైనా మార్పులు సంభవించి అనూహ్యంగా పుంజుకుంటే చెప్పలేము.

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పిలిచి చెప్పడంతో కాంగ్రెస్ అభ్యర్థిగా తిక్కవరపు సుబ్బరామిరెడ్డి రంగంలోకి దిగాడు. మూడు దశాబ్దాలుగా విశాఖ రాజకీయాలకు అంకితమైనా, నెల్లూరుజిల్లాను మరువని వ్యక్తి ఆయన. జిల్లా అంతటా బంధాలు, బంధుత్వాలు ఎక్కువే! పార్టీ కంటే వ్యక్తిగత ఇమేజ్‌తోనే ఓట్లు సంపాదించుకోగలడు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని చాలామంది డబ్బులు సంపాదిస్తుంటారు... కాని రాజకీయాలలోకి వచ్చి తన డబ్బునే ఖర్చుచేసిన వ్యక్తి ఆయన. నెల్లూరు అభ్యర్థిగా ఖరారు కాకముందే ఈ జిల్లాలో కోట్లాదిరూపాయల సొంత నిధులతో సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పరోపకారం తప్ప అపకారం తెలియని మనిషి. అందరిని కలుపుకుపోయే తత్వం... అందరితో కలిసిపోతాడు... కాబట్టి ప్రస్తుతమున్న ట్రెండ్‌ను మార్చేయగల శక్తియుక్తులు ఆయనకున్నాయి.

వై.యస్. సింపతితో ఒకరు, ఓటమి సింపతితో మరొకరు బలమైన వరపతితో ఇంకొకరు ముగ్గురూ హోరాహోరీగా ఢీకొనబోతున్న ఈ పార్లమెంటు పోరులో అదృష్టం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే!

## గుడ్‌న్యూస్‌తో గుడ్‌మార్నింగ్

(మొదటిపేజీ తరువాయి)

అంతరిక్ష ప్రయోగాల పరంపరలో భారత్ మరో మైలురాయిని దాటింది. శాస్త్ర సాంకేతిక రంగాలలో అగ్రరాజ్యాలను తలదన్నే రీతిలో పోటీ పడుతుంది. పెద్దదేశాలకు పెనుసవాళ్లు విసురుతూ అంతరిక్షరంగంలో అంతర్జాతీయంగా కీర్తిబావుటాలను ఎగురవేస్తుంది. ఇస్రో అంతరిక్ష విజయాల డైరీలో మరోపేజీ చేరింది. ఈ నెల 26వ తేదీ తెల్లవారుజామున 5.47గంటలకు నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష ప్రయోగకేంద్రం నుండి ప్రయోగించిన పీఎస్ఎల్‌వి-సి19 ఘనవిజయం సాధించింది. షార్‌లోని మొదటి లాంచ్‌ప్యాడ్ నుండి ఈ ప్రయోగం నిర్వహించారు. మొత్తం 18నిముషాల 57సెకన్లలో నాలుగు దశల్లో ప్రయోగం పూర్తై 480 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి రీశాట్ ఉపగ్రహాన్ని చేర్చారు. ఇస్రో చరిత్రలో అత్యంత బరువు(1,858కిలోలు)గల ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి!

తెల్లవారుజామునే ప్రయోగం కావడంతో శాస్త్రవేత్తలంతా ముందురోజు నుండే ప్రయోగ సన్నాహాలలో మునిగిపోయారు. చెన్నై, తిరుపతి, నెల్లూరు, బెంగుళూరు వంటి ప్రాంతాల నుండి మీడియా బుధవారం అర్ధరాత్రికల్లా షార్‌కు చేరుకున్నారు. ప్రయోగసమయం దగ్గరకు రాగానే షార్‌లోని అన్ని భవనాల మీద స్థానికులు ఎక్కి ఎంతో ఆత్రంగా తూర్పువైపు నింగికేసి చూడసాగారు. మైక్‌లో కౌంట్‌డౌన్ జీరోకు చేరుకోగానే నారింజరంగు నిప్పులు విరజిమ్ముకుంటూ పీఎస్ఎల్‌వి-సి19 నింగికేసి దూసుకుపోయింది. నూతనంగా నిర్మించిన మిషన్ కంట్రోల్‌రూమ్ నుండి శాస్త్రవేత్తలు ప్రయోగాన్ని పర్యవేక్షించారు. నాలుగుదశలలో ప్రయోగం విజయవంతం కాగానే శాస్త్రవేత్తలు ఒకర్నొకరు కౌగిలించుకుని అభినందనలు తెలుపుకున్నారు. పీఎస్ఎల్‌వి-సి19 విజయవంతం కావడంతో రాష్ట్రపతి ప్రతిభాపాటిల్, ప్రధాని మన్మోహన్‌సింగ్‌లు ఇస్రో శాస్త్రవేత్తల బృందానికి అభినందలు తెలిపారు. రాకెట్‌ప్రయోగం విజయం సాధించడంతో షార్ అంతటా ఆనందం ఆవరించింది.


## సిఎంఆర్ గోల్డెన్‌క్రాప్ డ్రా!



నెల్లూరులో అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్న సిఎంఆర్ షాపింగ్‌మాల్ తమ ఖాతాదారుల కోసం ఇటీవల గోల్డెన్‌క్రాప్ సేవింగ్‌స్కీంను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ స్కీంకు సంబంధించి లక్కీ డ్రాను అక్షయతృతీయ రోజైన 24వ తేదీన సిఎంఆర్ షాపింగ్‌మాల్‌లోనే నిర్వహించారు. ఖాతాదారులే అతిథులుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఒక టి.వి., రెండు వాషింగ్‌మిషన్‌లు, 5 మిక్సీలు, 6 హోం థియేటర్లు, 15 రైస్‌కుక్కర్లను లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు అందించారు. డ్రాలో రుషివర్మ టి.వి.ని, పి.ప్రవీణ్, సి.హెచ్.కృష్ణప్రసాద్ వాషింగ్‌మిషన్‌లను, సునీతసిందూరి, శ్రీనివాస్, బి.శివకుమార్‌రెడ్డి, డి.గంగశ్రీ, బి.సుబ్బరాయుడు హోంథియేటర్లను, కె.లక్ష్మీప్రసన్న, సి.హెచ్.వినూష్న, కె.హైమావతి, సి.హెచ్.సూర్యబాబు, సి.హెచ్.అబ్దుల్ కబీర్, స్నేహ మిక్సీలను, జి.రత్నప్రసాద్, టి.సందీప్‌కుమార్, ఎస్.గీతావాణి, పి.ప్రభావతి, ఎస్.కె.గౌసియా, ఎ.అలేఖ్య, బి.మాధవి, సి.హెచ్. రవీంద్ర, ఎస్.కె.ఆస్మా, కె.రేణుకాదేవి, ఎస్.డి.అహ్మద్, టి.రాంబాబు, కె.ఈశ, ఎస్.రామ్మూర్తిలు ఎలక్ట్రానిక్ రైస్‌కుక్కర్లను గెలుచుకున్నారు. సిఎంఆర్ అధినేత మావూరి వాసు, రాజీయాడ్స్ పెంచలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఇదీ నా కథ - 47**
**(1924 - 2011)**

# డాక్టరేట్ స్వీకారం




యూనివర్సిటీ సెనేట్ హాల్లో చెన్నారెడ్డిగారి అధ్యక్షతన స్నాతకోత్సవం వైభవోపేతంగా ప్రారంభమైంది. వేదిక మీద గవర్నర్ చెన్నారెడ్డి గారు, యూనివర్సిటీ ప్రోఛాన్సలర్, రిజిస్ట్రార్ మొదలైన వారితో పాటు ఆ దినం డాక్టరేట్ అందుకోబోతున్న సుప్రసిద్ధ కళాకారిణి శ్రీమతి వైజయంతి మాల, ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ సి.రంగరాజన్ నేను ఆసీనులయ్యాం.

చెన్నారెడ్డిగారు అధ్యక్షోపన్యాసం చేసి మా ముగ్గురికి గౌరవ డాక్టరేట్స్ ప్రదానం చేశారు. తర్వాత వారు నా స్పందన పద్యరూపంలో తెలియజేయమని కోరారు. వారి మాట కాదనలేక ఈ క్రింది పద్యం చదివాను.

'ఎక్కడో మారుమూల జనియించిన నిత్య కృషీవలుండనా
ప్రక్కన చేర మోజుపడి వచ్చినదీ చిరుదమ్మకానసే
నక్కున చేర్చుకొంటినిక అక్షర శిల్పములొక్కటొక్కటే
చెక్కెద నెల్లవారరసి చెక్కిలి ముద్దిడి మెచ్చునట్లుగన్'

సభలో హర్షధ్వానాలు వెల్లివిరిశాయి. చిదంబరం నుండి తిరిగిరాగానే 'రామాయణం' చిత్రంపై దృష్టి కేంద్రీకరించాను.

భాస్కర్‌రాజు ఆయా పాత్రలకనుగుణంగా మద్రాసులో ఆభరణాలు తయారు చేయించాడు. దుస్తులన్నీ హైదరాబాద్‌లోనే రూపొందించాం. పిల్లలందరికీ చదువుకు భంగం లేకుండా శబ్దాలయాలో ప్రతిదినం సాయంత్రం ఆరు నుండి తొమ్మిది గంటలవరకు అభినయంలోనూ, డైలాగ్ డెలివరిలోనూ సుమారు నాలుగుమాసాలు ట్రయినింగ్ ఇప్పించాను.

ఆ కార్యక్రమం జరుగుతుండగానే మ్యూజిక్ కంపోజింగ్ కోసం మద్రాసు నుండి మాధవపెద్ది సురేష్ వచ్చాడు. చిత్రంలోని పాటలు, పద్యాలు మొత్తం నేనే రాశాను. సురేష్ నెలలకొద్దీ శబ్దాలయలో వుండి గుణశేఖర్‌కు నాకూ, నచ్చే విధంగా స్వరకల్పన చేశాడు. ప్రకాశరావు గారి సూచన మేరకు చిత్రానికి అవసరమైన సెట్స్ ప్రత్యేకంగా వేయించవలసి వచ్చింది.

అన్నపూర్ణా స్టూడియోలో రెండు ఫ్లోర్లు నెలవారీ అద్దెకు తీసుకున్నాను. అక్కడే పిల్లలకు అనుగుణంగా సెట్స్, ఆసనాలు తయారు చేయించాను. సీతారాముల కళ్యాణం సెట్లో గ్రానైట్ రాళ్ళు ఖమ్మం నుండి తెప్పించి అమర్చాను. దశరథుడు పుత్రకామేష్ఠియాగం చేసే దృశ్యాన్ని చిత్రీకరించడం కోసం అమలాపురం నుండి వేదపండితులను పిలిపించాను. హోమగుండంలో వ్రేల్చేందుకు అచ్చమైన ఆవునెయ్యి తెప్పించాను. చిత్రంలో నెయ్యి వాసనరాదని నాకు తెలుసు. అయినా తీస్తున్నది 'రామాయణం' కాబట్టి చిన్న పనినైనా చిత్తశుద్ధితో నిర్వహించాలనే సంకల్పంతో అలా చేశాను.

అన్నపూర్ణా స్టూడియోలో షూటింగ్ జరుగుతుండగా శ్రీరాముడు అరణ్యవాసానికి వెళ్తున్న సందర్భంగా కనీసం మూడు వేల మందైనా పిల్లలు కావాలన్నాడు గుణశేఖర్. ఆ రోజు అరవై పాఠశాలల నుండి మూడువేల నాలుగు వందల మంది పిల్లలను పోగుచేసి అతనికి అప్పగించాను. అంతమంది పిల్లలకు మేకప్ వేయించడం కోసం నిర్మాతగా నేను పడ్డ శ్రమ నన్ను కంటతడి పెట్టించింది. ఆ మధ్యాహ్నం పిల్లలందరికీ భోజనం నా మిత్రుడు ఉండేల మాలకొండారెడ్డిగారు వారి సి.బి.ఐ.టి హాస్టల్లో తయారు చేయించారు. తర్వాత గుణశేఖర్ బడ్జెట్ విషయం పూర్తిగా మర్చిపోయి నా అనుమతి లేకుండానే ఇష్టమొచ్చినట్లు ఖర్చుపెట్టించసాగాడు. అయినా చిత్రం మధ్యలో రాజీపడలేక అతని ఇష్టానికి వదిలేశాను.

అన్నపూర్ణా స్టూడియోలో వర్క్ పూర్తయ్యాక యూనిట్ మొత్తం రాజమండ్రికెళ్ళాం. అంతకుముందే ఆర్ట్ డైరెక్టర్ భాస్కర్‌రాజు రాజమండ్రికి ఇరవై కిలోమీటర్ల దూరంలో శబరి ఆశ్రమాన్ని సహజసుందరంగా రూపొందించి ఉన్నాడు. మేము నిత్యం రాజమండ్రి నుండి అక్కడికి వెళ్ళేవాళ్ళం. తారక్ ప్రతి దినం అందరికంటే ముందే నిద్రలేచి నా రూమ్‌కొచ్చి తాతయ్యా! మీరింకా రెడీ కాలేదా! మనం చాలా దూరం వెళ్ళాలి అని నన్ను పురమాయించే వాడు. అది అతని చురుకుదనానికి, చొరవకు నిదర్శనం. మూడురోజుల్లో ఆ షెడ్యూల్ పూర్తయింది.

> 'శ్రీరామ చరితం రామాయణం
> సీతమ్మ హృదయం రామాయణం
> రామాయణం నిత్య పారాయణం'
>
> అన్న పాటను టైటిల్ సాంగుగా రాసి, మద్రాసు వెళ్ళి 'మంగళం పల్లి బాలమురళీకృష్ణ'గారి చేత పాడించి రికార్డ్ చేయించాను. రామాయణ పరంగా చాలా గొప్ప పాట నాచేత పాడించారని బాలమురళి గారు ఆనందం వ్యక్తం చేశారు. కాని ఆ పాటను నాకు చెప్పకుండానే చిత్రంలో నుండి తీసిపారేశాడు గుణశేఖర్.

తర్వాత అరకు లోయలోని 'బొర్రాకేవ్స్'లో అత్యంత ప్రయాసతో 'వాలి సుగ్రీవుల'కు సంబంధించిన సన్నివేశాలను షూట్ చేశాం. ఔట్ డోర్ షూటింగ్‌కు వెళ్ళిన ప్రతిసారి పిల్లలతో పాటు వారి తల్లులు కూడా వచ్చి సంపూర్ణ సహకారమందించారు.

సముద్రం మీద సేతువు నిర్మించే ఘట్టాన్ని వైజాగ్ హార్బర్ సమీపంలో చిత్రీకరించాం. సీతారాముల అరణ్యవాసం సందర్భంగా 'పంచవటి' ఆశ్రమాన్ని కేరళలో ఒక జలపాతం వద్ద నిర్మించాం కాని...షూటింగ్ ప్రారంభం కాకముందే వర్షానికి సెట్టు మొత్తం కొట్టుకపోయింది. అయినా నా సూచనమేరకు ఆర్ట్ డైరెక్టర్ భాస్కర్‌రావు తిరిగి ఆ సెట్టును అద్భుతంగా రూపొందించాడు.

ఆ షెడ్యూల్‌లో ముఖ్యపాత్రలు నాలుగే, రాముడు, సీత, లక్ష్మణుడు, రావణాసురుడు. మా ఆర్టిస్టులకు, వారి తల్లులకు, నాకు, గుణశేఖర్‌కు, మిగతా యూనిట్ సభ్యులందరికీ జలపాతానికి సుమారు ఇరవై కిలోమీటర్ల దూరంలో వున్న ఒక చిన్న టౌన్‌లో మకాం ఏర్పాటు చేశాను. అక్కడినుండి ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకే అందరం షూటింగ్‌స్పాట్‌కు వెళ్ళేవాళ్ళం.

రోడ్డు మీద నుండి సుమారు ఆరువందల అడుగుల లోతులో వుంటుంది. పర్ణశాల. అప్పటికే నేను మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న కారణంగా నన్ను ఒక కుర్చీలో కూర్చోబెట్టి దానికిరువైపులా రెండు గడలు కట్టి నలుగురు మనుషులు మోసుకొని వెళ్లేవాళ్ళు. నేను అక్కడే ఒక చెట్టు నీడన కూర్చొని ఆ మనోహర జలపాతాన్ని చూస్తూ ఖర్చుమాట మరచి, మురిసిపోయేవాణ్ని.

రామలక్ష్మణులిద్దరూ పర్ణశాలలో లేని సమయంలో రావణాసురుడు మారువేషంలో వచ్చి సీతను అపహరించే సన్నివేశాన్ని ఛాయాగ్రాహకుడు జోసఫ్ ఊహాతీతంగా చిత్రీకరించాడు. అంతటితో షూటింగ్ కార్యక్రమం పూర్తయింది. అప్పటివరకు ప్రపంచ సినిమాచరిత్రలో పన్నెండేళ్ళ వయసు దాటని వేలాదిమంది పిల్లలతో నిర్మించిన పౌరాణికచిత్రం లేదని తెలిసి నేను మహదానందం చెందాను. ఇక్కడొక బాధాకరమైన విషయం చెబుతాను.

'శ్రీరామ చరితం రామాయణం
సీతమ్మ హృదయం రామాయణం
రామాయణం నిత్య పారాయణం'

అన్న పాటను టైటిల్ సాంగుగా రాసి, మద్రాసు వెళ్ళి 'మంగళం పల్లి బాలమురళీకృష్ణ'గారి చేత పాడించి రికార్డ్ చేయించాను.

రామాయణ పరంగా చాలా గొప్పపాట నాచేత పాడించారని బాలమురళీ గారు ఆనందం వ్యక్తం చేశారు. కాని ఆ పాటను నాకు చెప్పకుండానే చిత్రంలోనుండి తీసిపారేశాడు గుణశేఖర్. అలా ఎందుకు చేశావని నేనతన్ని అడిగాను. ఒక దర్శకుడుగా ఆ పాట అవసరం లేదని నాకనిపించింది అని బాధ్యతారహితంగా సమాధానమిచ్చాడు. అది అతని అహంకారానికి నిదర్శనం.

రామాయణం 1997జూన్‌లో విడుదలైంది. చాలామంది ఎగ్జిబిటర్స్ మరొక 'లవకుశ' చిత్రాన్ని మాకందించారని నాకు ఫోన్ చేసి చెప్పారు. రాబడి కూడా మొదటి వారం అలాగే వుంది. ఆ ఉత్సాహంతో ఆర్టిస్టులందరితో కలసి రాష్ట్రమంతటా విజయయాత్ర సాగించాం. వెళ్ళిన ప్రతిచోటా ప్రజలు మా యూనిట్‌కు బ్రహ్మరథం పట్టారు. కాని అదే టైమ్‌లో 'అన్నమయ్య' చిత్రం విడుదలైంది. భారీ తారాగణంతో నిర్మించిన ఆ కమర్షియల్ సినిమా ముందు మా చిత్రం నిలవలేకపోయింది. అయినా రామాయణం జాతీయస్థాయిలో ఉత్తమ బాలలచిత్రంగా ఎన్నిక కావడంతో నేను పొంగిపోయాను.

(ఇంకా వుంది)



# ఘంటసాలకు ఘననీరాజనం



శిల్పి రాంబాబును సన్మానిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి




అలరించిన చిన్నారుల ఘంటసాల పాటలు

తెలుగుజాతి గర్వించదగ్గ స్వరసంగీత శిఖరాలలో ఘంటసాల వెంకటేశ్వరరావు అగ్రగణ్యులు. ఈరోజు ఆయన లేరు. ఆయన గొంతు మాత్రం అలాగేవుంది. ఆ గొంతు ప్రతి తెలుగోడి ఇంట వినిపిస్తూనే వుంటుంది. ప్రాణాపాయ స్థితిలో వున్న రోగికి సైతం ఆక్సిజన్ లాంటిది ఆయన పాట. తెలుగువారికి తరతరాలకు సరిపడా గానామృతాన్ని అందించిన ఆ మహాగాయకుడిని భావితరాలు మరచిపోకూడదు. తన గానంతో మన గుండెల్లో నిలిచిపోయిన ఆ మహాగాయకుడి ప్రతిరూపాన్ని విగ్రహంగా మనముందు ప్రతిష్ఠించుకోవాలనే సంకల్పంతోనే ప్రముఖ సేవాతత్పరుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన సొంత ఖర్చుతో 2011ఏప్రిల్ 14వతేదీన నెల్లూరులోని శ్రీ కస్తూర్బా కళాక్షేత్రంలో ఆయన శిలావిగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసారు. అయితే ఆనాడు తన స్వహస్తాలతో ఘంటసాల విగ్రహాన్ని ఆవిష్కరించిన గానగంధర్వుడు, నెల్లూరీయుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం ఘంటసాల కాంస్యవిగ్రహాన్ని పెడితే బాగుండేదని తన మనసులో మాట చెప్పడంతో, ఆ మాటను చెవికి కాకుండా, మనసుకు ఎక్కించుకున్న వేమిరెడ్డి ఆ దిశగా కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. 'లాయర్' వారపత్రిక సంపాదకులు తుంగా శివప్రభాత్ రెడ్డికి ఈ బాధ్యతలు అప్పగించగా, ఆయన పర్యవేక్షణలో ఘంటసాల విగ్రహప్రతిష్ఠ వేదిక అతిసుందరంగా రూపుదిద్దుకుంది. భారత్ బిల్డర్స్ అధినేత టివిఎస్ చలపతిరావు ఇచ్చిన డిజైన్‌తో అందమైన మండపం నిర్మాణం కాగా, హైద్రాబాద్‌కు చెందిన శిల్పి పోశన రాంబాబు జీవం ఉట్టిపడేరీతిలో ఘంటసాల కాంస్యవిగ్రహాన్ని మలిచారు.

ఈనెల 22న కస్తూర్బా కళాక్షేత్రం ప్రాంగణంలో ఘంటసాల విగ్రహ పునరావిష్కరణ కార్యక్రమం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేతులమీదుగా జరిగింది. సాయంత్రం రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతంలు శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి మన తెలుగు సంస్కృతికే వన్నెతెచ్చిన ఘంటసాల విగ్రహాన్ని నెలకొల్పినందుకు దాత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇతర కార్యనిర్వాహక బృందాన్ని అభినందించారు. శిల్పి రాంబాబును, భారత్ బిల్డర్స్‌కు చెందిన మదన్‌ను మంత్రి, ఎమ్మెల్యేలు శాలువాలతో సత్కరించారు. కళాంజలి అనంత్ ఆధ్వర్యంలో చిన్నారులు నాదప్రియ, వైష్ణవి, ప్రవీణ్, మల్లాది అనూషలు పాడిన ఘంటసాల పాటలు ఆ కార్యక్రమానికే ప్రత్యేకఆకర్షణగా నిలిచాయి.

## భాగ్యనగరాన వెలసిన ఇంద్రభవనం

# పార్క్ హయత్



మాతృదేవోభవ... పితృదేవోభవ... ఆచార్యదేవోభవ... ఈ సూక్తులను త్రికరణ శుద్ధిగా ఆచరించే వ్యక్తి మన నెల్లూరీయుడు డాక్టర్ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి. ఈ మూటితో పాటూ ఆయన ఆచరించే నాలుగోసూక్తి అతిథిదేవోభవ! మంచికీ, మర్యాదలకు పెట్టిందిపేరు నెల్లూరుజిల్లా. ఆతిథ్యరంగంలో ఈ గడ్డవాసులదెప్పుడూ పైచేయే! హైద్రాబాద్ నగరంలో ప్రసిద్ధి చెందిన స్టార్ హోటల్స్‌లో ఎక్కువ భాగం నెల్లూరీయుడైన జి.వి.కె.తో పాటు గునపాటి కుటుంబీకులవే. అలాగే ఇంకా ఎంతోమంది నెల్లూరీయులు ఆతిథ్యరంగంలో అమోఘమైన సేవలందిస్తున్నారు.

ఏ రంగంలోనైనా నెంబర్ వన్‌గా రాణిస్తాడనే పేరున్న సుబ్బరామిరెడ్డి తొలిసారిగా ఆతిథ్యరంగంలోకి అడుగుపెట్టారు. రాజధాని నగరంలో, బంజారాహిల్స్ ప్రాంతంలో మయసభను మరపించే రీతిలో, ఇంద్రభవనాన్ని తలపించే స్థాయిలో, అంతర్జాతీయ స్థాయికి తగ్గట్లుగా హోటల్ పార్క్ హయత్ హైద్రాబాద్‌ను నిర్మించారు. అంతర్జాతీయంగా విభాగాలు కలిగిన "హయత్" సారథ్యంలో హైద్రాబాద్ నగరానికే కొత్త సొబగులద్దిన ఈ ఐదునక్షత్రాల హోటల్‌ను ఈనెల 29వతేదీ సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ, పారిశ్రామిక, కళా, సినీరంగాల ప్రముఖులు పాల్గొననున్నారు. విశాలమైన 185 గదులు, 24 సూట్‌రూమ్స్, అత్యాధునికమైన రెస్టారెంట్‌లు, కాన్ఫరెన్స్‌హాల్స్, స్పా, జిమ్, స్విమ్మింగ్‌పూల్ వంటి వసతులతో సేవలందిస్తున్న ఈ హోటల్ 29వ తేదీన అధికారికంగా ఆవిష్కరింపబడుతోంది. సుబ్బరామిరెడ్డికి 'లాయర్' శుభాకాంక్షలు.

# వైద్యంలో వైవిధ్యం...

## డా॥ సి.యం.కె.రెడ్డి రచించిన "clinical signs in surgery" 400పేజీల డి.వి.డి ఆవిష్కరణ

నిత్యం వేలాది రకాల అనారోగ్య సమస్యలతో సతమతమౌతున్న లక్షలాది మంది రోగులకు వారిని పరీక్షించి చికిత్సనందించే వైద్యులకు ఉపయోగపడే విధంగా "clinical signs in surgery" అనే పేరుతో శస్త్రచికిత్సకు ముందు రోగ నిర్ధారణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయవలసిన భౌతికపరీక్షలు తదితర అంశాలపై తన సహచర వైద్యనిపుణుడు ప్రొఫెసర్ జె.యస్.రాజ్‌కుమార్‌తో కలసి ప్రొఫెసర్ సి.యం.కె.రెడ్డి రచించి రూపొందించిన 400పేజీల వ్యాసాలతో కూడిన డి.వి.డిని తమిళనాడు గవర్నర్ డా॥కె.రోశయ్య ఏప్రియల్ 23వ తేదీ చెన్నైలో రాజ్‌భవన్‌లో ఆవిష్కరించారు.



డా॥ సి.యం.కె.రెడ్డిని సత్కరిస్తున్న తమిళనాడు గవర్నర్ కె.రోశయ్య


రోగనిర్ధారణలో వివిధ రకాలైన రక్తపరీక్షలు, మూత్ర పరీక్షలు, ఎక్స్‌రేలూ, స్కానింగ్‌లూ తదితర విధానాలపై ఆధారపడుతున్న వైద్యులు అంతకు ముందే రోగిని భౌతికంగా క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షించి, ఆయన లోపాలను ముందుగానే గుర్తించవచ్చో, తెలిపే క్రమంలో ఈ గ్రంథాన్ని రూపొందించారు.

తెలుగువారి కీర్తిప్రతిష్ఠలను తమిళనాడులో పెంపొందిస్తూ అక్కడున్న తెలుగువారితోపాటు తమిళులకు సైతం తన వైద్యసేవల ద్వారా గత నాలుగు దశాబ్దాలుగా ఆత్మబంధువుగా మారిన డా॥ముద్దు కృష్ణారెడ్డికి తోడుగా ప్రొఫెసర్ జె.యస్.రాజ్‌కుమార్ ఈ గ్రంథ రూపకల్పనలో పాల్గొన్నారు.

ఈ ఇద్దరు వైద్యసారథులు చేసిన ప్రయోగాత్మక, పరిశోధనాత్మక ప్రయత్నాన్ని గవర్నర్ రోశయ్య అభినందించగా, ఇదే కార్యక్రమంలో పాల్గొన్న బెంగుళూరుకు చెందిన ఆంగ్లో-ఫ్రెంచ్ డ్రగ్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ అభయ్‌కానోరియా ఈ గ్రంథ డి.వి.డిని 20వేల కాపీలను రూపొందించి దేశంలోని అన్ని ప్రముఖ హాస్పిటల్స్‌కి, సుప్రసిద్ధ వైద్యులకు అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో డా॥యం.జి.ఆర్.మెడికల్ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.మయిల్‌వాహనన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తమిళనాడు శాఖ అధ్యక్షులు డా॥యల్.పి.తంగవేలు, డా॥సి.కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నిత్యం తన వైద్యవృత్తిలో తలమునకలై క్షణం తీరికలేకుండా ఆపదలో వున్న వారికోసం ఓ వైపు శ్రమిస్తూ మరో వైపు "వైద్యంలో వైవిధ్యం" కోసం తపిస్తున్న నెల్లూరు ముద్దుబిడ్డ డా॥సి.యం.కె.కి "లాయర్" అభినందనలు.

# చంద్రయాన్-2 సిద్ధమౌతుంది

## - ఇస్రో ఛైర్మెన్ డా॥రాధాకృష్ణన్



చంద్రయాన్-2 ప్రయోగించేందుకు భారత అంతరిక్ష సంస్థ సిద్ధమౌతుందన్నారు సంస్థ ఛైర్మెన్ డా॥రాధాకృష్ణన్. 26వతేదీ నెల్లూరు శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్‌లో పియస్ఎల్‌వి సి-19 ప్రయోగం విజయవంతమైన తర్వాత ఆయన మీడియా సెంటర్‌కు చేరుకుని మాట్లాడారు. 321టన్నుల బరువుగల రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహాన్ని పియస్ఎల్‌వి-సి-19 ద్వారా ప్రయోగించి విజయం సాధించామన్నారు. ఈ ఉపగ్రహం కక్ష్యలో 5 సంవత్సరాలు పనిచేస్తుందన్నారు. ఇందుకోసం 490కోట్ల రూపాయలు వెచ్చించామన్నారు. మే ఒకటవ తేదీ నుండి ఉపగ్రహం తన విధులు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. భారతదేశ కీర్తికిరీటంలో మరో ప్రముఖమైన ఆణిముత్యం చంద్రయాన్-2 అని, 2014లో ప్రయోగించేందుకు నిర్విరామంగా శాస్త్రజ్ఞులు పరిశ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

పియస్‌యల్‌వి-సి-19 ప్రయోగం విజయవంతమైన విషయం తెలిసిన వెంటనే రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభాపాటిల్, ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్, రాష్ట్రముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలు శాస్త్రజ్ఞులకు, షార్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారని ఆయన వివరించారు. పియస్‌యల్‌వి-సి-19 ప్రయోగం విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన అందరికీ ఆయన అభినందనలు తెలిపారు.




Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.

PDF Compressor Free Version